Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9695824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 132, పేజీలు - 08
బుధవారం, ఆగష్టు2, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఎమ్మెల్యేల అవినీతి గులాబి పార్టీ కొంప ముంచనుందా.?

- గులాబీ పార్టీలో తప్పుడు అఫిడావిట్ల కలవరం - ఎన్నికల ముందు ఎమ్మెల్యేల అవినీతిపై ప్రకంపణలు
- అఫిడావిట్ల అంశం నిజమైతే కేసీఆర్ స్పందనేంది.? - సిట్టింగ్ లలో టికెట్ దక్కేది ఎవరికి.?
- కేసీఆర్ కొత్త నాయకులకు అవకాశం ఇవ్వరా.? - ఎప్పుడు సిట్టింగులకేనా టికెట్, ఉద్యమకారులకు పరిస్థితి ఏంది.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మరో నాలుగు నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ప్రధాన పార్టీలన్నీ ఎన్నికల మూడ్ లోకి వచ్చేశాయి. ముఖ్యంగా అధికార బీఆర్ఎస్ పార్టీ ఈసారి కూడా విజయం సాధించి ముచ్చటగా మూడో సారి అధికారం చేపట్టాలని పట్టుదలతో ఉంది.అందుకు తగ్గట్టుగానే కేసీఅర్ వ్యూహాల రూపకల్పణ చేస్తు ముందుకు సాగుతున్నారు. రాష్ట్రం ఏర్పడినది మొదలుకొని రెండు సార్లు గెలిచిన బీఆర్ఎస్ స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించి అధికారం చేజిక్కించుకుంది. కాగా ఈసారి మాత్రం అంతకు మించి అనేలా ఏకంగా 100 సీట్లు కైవసం చేసుకోవాలనే లక్ష్యం పెట్టుకుంది. దాంతో ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల విషయంలో కేసీఆర్ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ప్రజా మద్దతు ఉన్నవారికే సీట్లని, సర్వేల ఆధారంగానే ఎంపిక ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలలో ఎవరికి సీటు దక్కే అవకాశం ఉందనేది ఆసక్తికరంగా మారింది. ఇదిలాఉంటే బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సంబంధించి మరో అంశం ప్రస్తుతం రాజకీయాలలో కాక బుట్టిస్తున్న అంశంగా మారింది. 2018 లో ఎన్నికల సందర్భంగా దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు తప్పుడు అఫిడవిట్లు దాఖలు చేసినట్లు సమాచారం.వారిలో బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలే అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ఈ నెలాఖరులోనే హైకోర్టు ఈ కేసులపై తీర్పు ఇచ్చే అవకాశం ఉంది. దీంతో ఎవరిపై వేటు పడుతుందో అనే చర్చ ఆసక్తికరంగా మారింది. అసలే పలువురు ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని వారంతా జాగ్రత్తగా ఉండాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని స్వయంగా కేసీఆరే తన పార్టీ ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఎమ్మెల్యేల అవినీతి నిజమనే రీతిలో తప్పుడు అఫిడవిట్ల అంశం తెరపైకి రావడంతో బీఆర్ఎస్ ని తీవ్రం కలవర పరుస్తోంది. ఒకవేళ అఫిడవిట్ల అంశం నిజమని తేలితే ఆ ఎమ్మెల్యేలపై కేసిఆర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

## ఆగస్టు 8న అవిశ్వాస తీర్మానంపై చర్చ

- 10న ప్రధాని సమాధానం
- ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాసంపై చర్చ తేదీలు ఖరారు
- ఆగస్టు 8, 9, 10 వ తేదీల్లో చర్చ, 10వ తేదీన ప్రధాని సమాధానం
- లోక్‌సభలో మోదీ సర్కారుకు సంపూర్ణ మెజారిటీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి మణిపూర్ అంశంపై ఇరు సభలు వాయిదాలతోనే కాలం వెళ్లదీస్తున్నాయి. మణిపూర్‌లో మహిళలపై జరిగిన అమానవీయ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం ఇవ్వాలని పట్టుబడుతుండగా స్వల్ప కాలిక చర్చ చేపడతామని కేంద్ర ప్రభుత్వం చెప్పడంతో పార్లమెంటులో ప్రతిష్ఠంభన వీడటం లేదు. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా మణిపూర్ ఘటనపై బదులు ఇస్తారని కేంద్రం చెప్పినప్పటికీ ప్రతిపక్షాలు ప్రధాని మోదీ స్పందించాలని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే చివరి అస్త్రంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఈ అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా ఆమోదించగా లోక్‌సభ వ్యవహారాల కమిటీ సమావేశం నిర్వహించి తేదీలు ఖరారు చేసింది. ఆగస్టు 8వ తేదీ నుంచి 3 రోజులపాటు అవిశ్వాస తీర్మానంపై పార్లమెంటులో చర్చ జరగనుంది. చివరి రోజైన ఆగస్టు 10వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం చెప్పనున్నారు.

6లో

## బిల్లులు తిప్పి పంపడం నా ఉద్దేశం కాదు

- మంత్రి కేటీఆర్‌కు గవర్నర్ తమిళి సై కౌంటర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం ముఖ్యమైన బిల్లుల విషయంపై మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందరరాజన్ స్పందించారు. గవర్నర్ ఆ వ్యాఖ్యలను ఖండించారు. తాను కొన్ని బిల్లులను ఆమోదించానని, అసలు బిల్లులను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో కారణం వివరించారు. తాను

6లో

## ప్రాజెక్టుల ఘనత మాదే

- సీమలో చంద్రబాబు కామెంట్స్

- వైసీపీ పాలనలో నియోజకవర్గానికో సైకో తయారవుతున్నాడన్న చంద్రబాబు
- రోడ్డుకు మట్టి వేయలేరు.. 3 రాజధానులు కడతారట అంటూ ఎద్దేవా
- వైసీపీని భూస్థాపితం చేస్తే తప్ప న్యాయం జరగదని వ్యాఖ్య
- ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా నంద్యాల జిల్లాలో పర్యటన



**నంద్యాల (ప్రశ్న న్యూస్)** రాయలసీమ ప్రాజెక్టుల పర్యటన కోసం నంద్యాల జిల్లా నందికొట్కూరు చేరుకున్న టీడీపీ అధినేత చంద్రబాబు పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. భారీ ఎత్తున తరలివచ్చిన టీడీపీ కార్యకర్తల్ని ఉద్దేశించి మాట్లాడారు. ముందుచూపుతోనే ప్రాజెక్టులను తెలుగుదేశం చేపట్టిందని చంద్రబాబు తెలిపారు. కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల కోసం చేపట్టిన ప్రాజెక్టు హంద్రీనీవా

6లో

## ఏపీ అప్పులపై లెక్కలు చెప్పిన పురందేశ్వరి

- జగన్ ప్రభుత్వం చేసిన అప్పులకు, తప్పులకు మల్లగుల్లాలు పడుతోందన్న పురందేశ్వరి
- ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్
- నిర్మలా సీతారామన్ ఆర్బీఐ పరిధిలో తీసుకున్న అప్పుల గురించి చెప్పారని వెల్లడి
- తాను అనధికారికంగా చేసిన అప్పులు గురించి చెప్పానని వివరణ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో అప్పులపై కేంద్ర ఆర్థికమంత్రి పార్లమెంటులో చేస్తున్న ప్రకటనలు రాష్ట్రంలో అధికార వైసీపీలో ఉత్సాహాన్ని నింపాయి. ముఖ్యంగా చంద్రబాబు ప్రభుత్వంతో పోలిస్తే జగన్ సర్కార్ చేసిన అప్పు కేవలం 1.77 లక్షల కోట్లు మాత్రమేనని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా పార్లమెంటులో ప్రకటించడంతో ఇన్నాళ్లూ విపక్షాలు వైసీపీ సర్కార్ పై చేసిన విమర్శల్లో పస లేదని తేలిపోయింది. అయితే నిర్మలమ్మ చేసిన ప్రకటనపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి స్పందించారు. రిజర్వుబ్యాంకుకు చూపించిన రూ.15

6లో

## కరోనా కాదు దాని తాత వచ్చినా తెలంగాణ రెడీ

- అంబులెన్సుల ప్రారంభోత్సవంలో హారీష్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మరిన్ని అంబులెన్స్‌లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. వాటిని సీఎం కేసీఆర్ జెండా ఊపి నెక్లస్ రోడ్డులోప్రారంభించారు. వీటిలో రెగ్యులర్ అంబులెన్స్‌లు 204 ఉంటే అమ్మఒడి వాహనాలు 228 ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు 75 లక్ష జనాభాకు ఒక అంబులెన్స్ అందుబాటులో ఉండేదని ఇప్పుడు దాన్ని 75వేలకు తగ్గించినట్టు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. అంటే ప్రస్తుతం తెలంగాణలో 75 మంది జనాభాకు ఒక అంబులెన్స్ అందుబాటు ఉందన్నారు. 2014 లో 321 అంబులెన్స్‌లు అందుబాటులో ఉంటే ఇప్పుడు దాని సంఖ్యను 455కు పెంచినట్టు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు రెస్పాన్స్ టైం 30 నిమిషాలు అంటే ఫోన్ చేసిన తర్వాత 108 అంబులెన్స్ కాల్ చేసిన స్థలానికి చేరుకున్న టైం అన్నమాట.

6లో

## ఇలాంటి సీఎంను నేనెప్పుడూ చూడలే

- సీఎం కేసీఆర్ తీరుపై రేవంత్ రెడ్డి ఆగ్రహం
- రైతులను వదిలేసి మహారాష్ట్రకు వెళ్లటంపై అభ్యంతరం
- ఇంత కఠిన హృదయమున్న సీఎంను చూడదలేని వ్యాఖ్య



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ ఓవైపు అల్లకల్లోలమైతే తనకేమీ పట్టనట్టు సీఎం కేసీఆర్ మాత్రం రాజకీయాలు చేస్తున్నారంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వరదలకు పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్ర కష్టాల్లో ఉంటే వాళ్లను పరామర్శించి భరోసా కల్పించాల్సిందిపోయి సీఎం కేసీఆర్ మహారాష్ట్రకు వెళ్లడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత కఠిన హృదయం ఉన్న సీఎంను తాను ఎప్పుడూ చూడలేదని అసహనాన్ని వ్యక్తం చేశారు రేవంత్ రెడ్డి. రైతుల పట్ల కేసీఆర్ వ్యవహరిస్తోన్న నిర్లక్ష్య వైఖరిపై ఢిల్లీలో తెలంగాణ భవన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు రేవంత్ రెడ్డి నిరసన వ్యక్తం చేయనున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఏఐసీసీకి చెందిన పలువురు నేతలు పాల్గొననున్నారు.అధికారిక

6లో

## హామీలు సరే మరి నిధులేవి.?

- అంతా ఎన్నికల జిమ్మిక్కులేనా.?

- వరద తక్షణ సాయంగా 500 కోట్ల ప్రకటన మరి గత సంవత్సర సాయం నిధులేవి.?
- ఉద్యోగుల జీతాలకే డబ్బులు లేవు మరి ఈ హామీలెలా నెరవేర్చుతారు
- క్యాబినేట్ నిర్ణయాలు వినడానికి చెవులకు ఇంపుగానే ఉన్న నిధులెక్కడి నుండి వస్తాయి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. పీకల్లోతు అప్పుల్లో ఉన్న ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసుకోవడంతో పాటు హైదరాబాద్ నగరం నలుమూలల మెట్రోను విస్తరించేందుకు నిర్ణయించింది. అయితే మంత్రి మండలి తీసుకున్న ఈ నిర్ణయాల సాధ్యా సాధ్యాలపై ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలలో చర్చ మొదలైంది. తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ కార్పోరేషన్ (టి.ఎస్.అర్.టీ.సీ)



6లో

## విశాఖ అభివృద్ధితో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారిపోతాయ్

- ఇనార్బిట్ మాల్ భూమి పూజలో సీఎం జగన్

**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** విశాఖతోపాటు ఉత్తరాంధ్ర రూపు రేఖలు మార్చేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు సీఎం జగన్. విశాఖలో ఏర్పాటు చేయబోతున్న ఇనార్బిట్ మాల్‌కు శంకుస్థాపన చేసిన ఆయన సభను ఉద్దేశించి మాట్లాడుతూ సౌతిండియాలోనే అతి పెద్ద మాల్ విశాఖలో రాబోతుందన్నారు సీఎం జగన్. ఇది పూర్తై 8వేల మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. విశాఖలోనే ఇంటర్‌నేషనల్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకి కూడా ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ఇవన్నీ లైవ్‌లోకి వస్తే విశాఖతోపాటు ఉత్తారంధ్ర రూపు రేఖలే పూర్తిగా మారిపోతాయని అభిప్రాయపడ్డారు. విశాఖలోని



కైలాసపురం వద్ద ఇనార్బిట్ మాల్‌కు భూమి పూజలు చేసారు. ఇనార్బిట్ మాల్‌ను 15 ఎకరాల్లో ఆరువందల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నారు. దీంతోపాటు గ్రేటర్ విశాఖ చేపట్టే మరో 136 కోట్ల

6లో

## అన్నాభావు సాఠేకు భారతరత్న ఇవ్వాలి

- రష్యానే ఆయన్ని గుర్తించిందన్న కేసీఆర్

**వాటేగావ్ (ప్రశ్న న్యూస్)** మహారాష్ట్ర యుగకవిగా, దళిత సాహిత్య చరిత్రలో ఆద్యుడిగా పేరొందిన అన్నాభావు సాఠేకు భారతరత్న పురస్కారాన్ని అందించాలని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ డిమాండ్ చేశారు. అన్నాభావు సాఠేకు భారతరత్న ఇవ్వాలన్న ప్రతిపాదనకు తెలంగాణ ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు. అన్నాభావు సాఠే గొప్పతనాన్ని గుర్తించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నానని సీఎం కేసీఆర్ చెప్పారు. మహారాష్ట్రలోని వాటేగావ్‌లో నిర్వహించిన అన్నాభావు సాఠే 103వ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాఠే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



6లో

## కళ్ల కలక విషయంలో ఆందోళన అవసరం లేదు

- ఇది ఒక ఇన్ఫెక్షన్ మాత్రమే



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కళ్ల కలక విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అసరం లేదని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. వానాకాలంలో వైరల్ ఫీవర్‌తో పాటుగా సోకే ఈ తరహా ఇన్‌ఫెక్షన్ల వల్ల ప్రమాదకర పరస్థితులేమి సంభవించబోవని వైద్యనిపుణులు చెబుతున్నట్లు వివరించారు. కళ్లు ఎర్రబడటం, కంటి నుంచి నీరు కారడం, వాపు రావడం వంటివి కళ్ల కలక ముఖ్య లక్షణాలుగా గుర్తించారని.. దీని పట్ల అప్రమత్తంగా ఉంటే సరిపోతుందన్నారు. కళ్ల కలక, ఇతర సీజనల్ వ్యాధుల పట్ల తెలంగాణ వైద్యారోగ్య

6లో

# వైభవంగా రేణుక మాతా అభిషేకం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం అమ్మను నమ్ముకుంటే అన్నీ సుఖాలే కలుగుతాయని రేణుకా మాతా ఆశీస్సులతో ప్రజలందరిని చల్లగా చూడాలని గౌడ సంఘం సభ్యులు మాతాను వేడుకున్నట్టు తెలిపారు.మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ద్వితీయ వార్షికోత్సవం అనంతరం 35 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం సభ్యులు ఎల్లమ్మ అభిషేక అలంకరణ కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరిక ల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నదాన వితరణలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ,ఆత్మ కమిటీ చైర్మన్ శేఖర్ , ఉప సర్పంచ్ చెన్నయ్య ,సొసైటీ చైర్మన్ నాగురి మనోహర్,రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,కిరణ్ కుమార్ గౌడ్,శివకుమార్ గౌడ్,సంఘమేశ్వర్, దుర్గ ప్రసాద్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, చిన్న రాములు ,సత్యనారాయణగౌడ్,యాదగౌడ్, శేఖర్, పాపగౌడ్, కుమ్మరి నాగరాజు , అంజయ్య, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే ఇదేనా.?

**డ్రామాగా ఉప్పల్ ఎమ్మెల్యే పాదయాత్ర: కొండ్రాన్ పల్లీ గిరిబాబు**

**ప్రజా సమస్యలు పట్టించుకోని ఉప్పల్ ఎమ్మెల్యే**

**రామంతపూర్ వివేక్ నగర్ లో రోడ్ల పరిస్థితి దారుణం**

**వర్షం పడితే చెరువులను మరిపిస్తున్న కాలనీలు**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రామంతపూర్ డివిజన్ వివేక్ నగర్ లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యల తో ప్రజలు ఇబ్బంది పడుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు మా సమస్యలను పట్టించుకోవడంలేదని స్థానికులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కొండ్రాన్ పల్లీ గిరిబాబుకు సమస్యలు తెలపడంతో కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశానని చెప్పుకునే ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి రామంతపూర్ లో వివేక్ నగర్ నగర్ కాలనీలో ప్రజా సమస్యలు మీకు తెలవదా, నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని చెప్పుకునే భేతి సుభాష్ రెడ్డి మాతోని కాలనీలలో పర్యటించండి సమస్యలు మీకు చూపిస్తామని గిరిబాబు అన్నారు.ఎన్నికలు దగ్గర పడడంతో ప్రజలను మభ్యపెట్టి పాదయాత్ర చేస్తున్నారే తప్ప ప్రజా సమస్యలు తీర్చడానికి ఎమ్మెల్యేకు పాదయాత్ర అవసరమా? ఒక నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉండి ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి పాదయాత్ర చేస్తున్నావే పాదయాత్రలో అధికారులు ఉండరా? ప్రజా సమస్యల పాదయాత్ర నా లేక ఎన్నికల ప్రచారమా? 19 రోజుల నుంచి పాదయాత్ర చేస్తున్నా రే ఎన్ని ప్రజా సమస్యలు తీర్చారు? మీరు పాదయాత్ర చేసిన కాలనీలలో సమస్యలు లేవా? నాలుగున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి ప్రజా సమస్యలను తీర్చలేదా? ఎన్నికలు దగ్గర పడటంతో ప్రజా సమస్యలు తీరుస్తానని పాదయాత్రలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారా? మీ అభివృద్ధి ఏంటో మేము చూపిస్తాము, ఉప్పల్ నియోజకవర్గ యువకులకు ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు? కాప్రా నాచారం ఇండస్ట్రీ ఏరియాలో ఎంత మందికి ఉపాధి కల్పించాలని గిరిబాబు ప్రశ్నించారు.ప్రజా సమస్యలు ఎక్కడైనా తీర్చావా అని ప్రశ్నించారు. స్థానిక కార్పొరేటర్ బండారి శ్రీవాణి కాలనీ ప్రజలు సమస్యలతో బాధపడుతుంటే వారి సమస్యలను పరిష్కరించే సమయం కూడా మీకు లేదా? ప్రతి కాలనీలలో ప్రజా సమస్యలు తీర్చడంలో మీరెందుకు పక్షపాతం చూపిస్తున్నారని గిరిబాబు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వివేక్ నగర్ కాలనీవాసులు సతీష్, లింగం, టింకు, నాగేశ్వర్, వసంతరావు, కనకయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలి

**జిల్లా కలెక్టర్ కు టియూడబ్ల్యూజె (టిజెఎఫ్ )143 వినతి**




కొత్తగూడెం ( ప్రశ్న న్యూస్) ఆన్లైన్ చేసుకున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికి రెండో విడత సమావేశం ఏర్పాటు చేసి అక్రిడిటియేషన్ కార్డులను మంజూరు చేయాలని జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా కు వినతి పత్రం అందించారు. అక్రిడిటియెషన్ కార్డు లేనందున కొంతమంది వర్కింగ్ జర్నలిస్టులకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, రెండో విడత సమావేశాన్ని ఏర్పాటు చేసి పెండింగ్ లో ఉన్న అక్రిడియెషన్ కార్డులను మంజూరు చేయవలసిందిగా కోరారు. కలెక్టర్ ని కలిసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ మహమ్మద్, అక్రిడియెషన్ కమిటీ సభ్యులు వట్టి కొండ రవి, చంద్ర నరసింహారావు, కాటా సత్యం ఉన్నారు

# ఘనంగా నోల్ ఫార్మసీ ఎండి సండ్రపల్లి వెంకటయ్య జన్మదిన వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రామంతాపూర్ ఇండస్ట్రియల్ ఏరియాలో నోల్ ఫార్మసీ ఎండి సండ్ర పల్లి వెంకటయ్య పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి,ఈ కార్యక్రమంలో సర్వ బాబు యాదవ్, గడ్డం రవి, భాస్కర్, నరేష్, జంగీర్, సూరం శంకర్, రాజు యాదవ్, బోసాని పవన్ కుమార్, ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నసాగర్ తో ఒరిగేందేమీ లేదు

**దమ్మంటే మంత్రి హరీష్ రావు,**

**ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి చర్చకు రావాలి..!!**

**నీళ్ల దొంగలు మామా అల్లుళ్లే**

**తెలంగాణా పీసీసీ నేతలు మ్యాడం**

**బాలకృష్ణ సుప్రభాతరావు, సవాల్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కల్వకుంట్ల చంద్రశేకర్ రావు కుటుంబం గొప్ప చెప్పుకుంటున్న మల్లన్నసాగర్ ప్రాజెక్టు ద్వారా రైతులకు దక్కింది సున్నా ప్రయోజనమేనని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేతలు చౌదరి సుప్రబాతరావు, మ్యాడం బాలక్రిష్ణ తేల్చేశారు. ఈ మేరకు మంగళవారంనాడు వారు మెదక్ పట్టణంలోని మహబూబ్ నహర్ కెనాల్ కాలువ నుండి బొల్లారం మత్తడి వరకు కాంగ్రెస్ నేతలతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా వార బొల్లారం మత్తడిని పరిశీలించారు. కాలువ దుస్థితికి రాష్ట్ర మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాత్రమే బాధ్యులని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల కోట్ల రూపాయలతో కట్టిన మల్లన్నసాగర్ ఇపుడు పని చేయడం లేదని, నిజాం హయాంలో నిర్మించిన ఘణాపురం ప్రాజెక్టు నీటితో బొల్లారం మత్తడి దూకి అలుగు పారుతున్నదన్నారు. కేసీఆర్ కొల్లబొల్లి మాటలకు బొల్లారం మత్తడి సాక్ష్యంగా నిలిచిందన్నారు. ఈ విషయంలో తేల్చేందుకే బొల్లారం మత్తడిని సందర్శించామని, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి దమ్ముంటే చర్చకు సిద్ధపడాలని సవాల్ విసిరారు. లేదంటే కేసీఆర్ కట్టిన ఎత్తిపోతలు ఉత్తపోతలేనని ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. సహజసిద్ధమైన నీటి వనరులతో విరాజిల్లుతున్న మెదక్ జిల్లాను నాశనం చేయాలనే సంకల్పంతో మంత్రి హరీష్ రావు పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘణాపురం ప్రాజెక్టును మించిన నీటి వనరు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేదని, అలాంటి ప్రాజెక్టుకు పట్టిన గ్రహణం హరీష్ రావు, పద్మ మాత్రమేనని ధ్వజమెత్తారు. 9 ఏళ్ల క్రితం ప్రారంభించిన కాలువల మరమ్మతు పనులు ఇంకా ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నించారు. దీనికి స్థానికి ఎమ్మెల్యే, మంత్రి హరీష్ రావు మాత్రమే బాధ్యులని తేల్చేశారు. మెదక్ జిల్లా ప్రజలకు మంజీరా నీళ్లు దక్కకుండా మామా అల్లుళ్లు కుట్ర పన్నారని, అందులో భాగంగానే మల్లన్నసాగర్ అనే ప్రాజెక్ట్ ను బూచీగా చూపారని ఆరోపించారు. అందుకే వారిని నీళ్ల దొంగలు అంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ అద్యక్షులు గోవర్ధన్,జిల్లా ఎస్టి సెల్ అద్యక్షులు అశోక్ నాయక్,వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్,ఎంపీటీసీలు ప్రసాద్ గౌడ్, గొండ స్వామి, విక్రమ్, కాంగ్రెస్నాయకులు, డాకిస్వామి, నాగిరెడ్డి, అల్లాడి వెంకటేష్, దండు శివకుమార్, పంతులు బూమన్న, అఫ్సర్, బాచరం కృష్ణ, మదురి నవీన్, డాకి నాగేందర్, నవీన్ ,సంతప్ప, సల్మాన్, జాకీర్, జకేరియ, వివిధ మండలాల నుంచి వచ్చిన సుమారు వంద మంది నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన కొల్చారం ఎస్సై సార శ్రీనివాస్ గౌడ్




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మండలంలో 3 ఏళ్ల 9 నెలలు సేవలందించిన ఎస్సైసహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన ఎస్సైకొల్చారం మండల ఎస్సైగా గత మూడేళ్ల 9 నెలలుగా సేవలందిస్తూ,శాంతిభద్ర విషయంలో ప్రజలతో మమేకమైన ఎస్సై సార శ్రీనివాస్ గౌడ్ మంగళవారం బదిలీపై కామారెడ్డి జిల్లా మాచరెడ్డి కి వెళ్లారు. అంతకుముందు బదిలీపై వెళ్తున్న ఎస్సై శ్రీనివాస్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ తాను పనిచేసిన ఈ పూర్తికాలంలో తనకు పూర్తిసంతృప్తిని చిందన్నారు. ముఖ్యంగా మండలంలోని ప్రజలు తనకు అండగా ఉంటూ గ్రామాల్లో శాంతిని నెలకొల్పేందుకు సహకరించిన తీరు మరిచిపోలేని దన్నారు.ఇదే సమయంలో వృత్తి రిత్య తాను తీసుకున్న నిర్ణయాలు కఠినంగా ఉన్న,ప్రజల నుండి పూర్తి సహకారం అందిందన్నారు.తనకు సహకరించిన సిబ్బందికి,ఇదే సమయంలో మండలంలోని ప్రజాప్రతినిధులకు,అన్ని వర్గాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్ఓసి అందజేసిన ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని ఇఫ్కో డైరెక్టర్ యం. దేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీకి చెందిన అజార్ నవాబ్ తండ్రి అఫ్జల్ నవాబ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం మెదక్ ఎమ్మెల్యే శ్రీమతి యం. పద్మాదేవేందర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్వోసీ మంజూరు చేయించారు. ఈ మేరకు మంగళవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇఫ్కో డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి అజార్ కుటుంబ సభ్యులకు ఎల్ వో సి పత్రమును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ పట్టణ అధ్యక్షులు యం. గంగాధర్,కౌన్సిలర్ జయరాజ్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్,నాయకులు రాగి. అశోక్, జుబేర్ తదితరులు ఉన్నారు.

# ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో ఈరోజు స్థానిక సర్పంచ్ బుడ్డస్వర్ణలత భాగ్యరాజ్ ఆధ్వర్యంలో హరితహారం భాగంలో ఇంటింటికి వెళ్లి ఆరు మొక్కల చొప్పున అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చెట్లను నాటడం వల్ల మనకు ఎన్నో లాభాలు ఉన్నాయని చెబుతూ ఇంటి పరిసరాలలో శుభ్రంగా ఉంచుకోవాలని వాటర్ ను వేడి చేసుకొని త్రాగాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంతోష్ కుమార్, ఎఫ్ ఎ ప్రదీప్, పారిశుద్ధకార్మికులు. వాచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధపురం లో కోతుల బెడద

**పట్టించుకోని పంచాయతీ పాలకవర్గం**

**ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెడుతున్న పంచాయతీ సెక్రెటరీ**

**సెక్రెటరీ పై గ్రామ ప్రజల ఆగ్రహం**



వాజేడు (ప్రశ్న న్యూస్) ములుగు జిల్లా వాజేడు మండలంలోని జగన్నాధపురం గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని గ్రామ ప్రజలు గగ్గోలు పెడుతున్న పంచాయతీ పాలకవర్గం సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ కి ఎన్నిసార్లు కోతుల బెడద నుండి మమ్మల్ని రక్షించాలని ఇంట్లో నిత్యాఅవసర సరుకులు లేకుండా చేస్తున్నాయని ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని ఆగ్రహించిన ప్రజలు గ్రామంలో కోతుల బెడదా కాకుండా వర్షాకాలం కావడంతో ఎక్కడపడితే అక్కడ రోడ్ల వెంట మురికి నీరు కూడా పంచాయతీ శుభ్రం చేయట్లేదని తాటి ముంజలు రోడ్ల వెంట ఉండడం వలన ద్విచక్ర వాహనదారులకు అనేక ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోవడంలేదని మురుగునీటి కాలువలు శానిటైజ్ బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని ఇదే అదనుగా దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని పై అధికారులు స్పందించి జగన్నాధపురం గ్రామాన్ని తక్షణమే శానిటైజ్ బ్లీచింగ్ పౌడర్ కార్యక్రమాలు మురుగునీటి గుంటలో చేపట్టి కోతుల బెడద నుండి గ్రామ ప్రజలను రక్షించాలని జగన్నాధపురం ప్రజలు కోరుతున్నారు.

# గాంధీభవన్ లో ఆదివాసీ కాంగ్రెస్ నాయకుల సమావేశం



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )నిన్న గాంధీ భవన్ లో టీపీసీసీ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే టీపీసీసీ ఎస్టి సెల్ అధ్యక్షులు బెల్లం నాయక్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల వారి అధ్యక్షులతో మిట్టింగ్ జరిగింది దంట్లో భాగంగా ఏఐసీసీ సెక్రటరీ రోహిణ్ చౌదరి , మన్సూర్ అలీ , రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు రవి బలరాం నాయక్ అలాగే అన్ని జిల్లాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, కోఆర్డినేటర్ లు హాజరయ్యారు.ఒకటి రాష్ట్ర వ్యాప్తంగా దేశవ్యాప్తంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇక్కడున్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు చేస్తున్నటువంటి ఆదివాసులకు చేస్తున్నటువంటి అన్యాయలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసి ఆదివాసీ, గిరిజనులకు అండగా నిలబడాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.మణిపూర్ లో ఆదివాసుల మీద జరుగుతున్నటువంటి అత్యాకాండ కు నిరసనగా రేపు మూడో తారీకు నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర అఖిల భరత్ ఆదివాసి కాంగ్రెస్ శివాజీ రావు మొగే నాయకత్వంలో భారీ ఎత్తున నిరసన దీక్ష కార్యక్రమాన్ని చెప్పటం దానికి పెద్ద ఎత్తున తెలంగాణలో ఉన్నటువంటి ఆదివాసీ సోదరులు, గిరిజనుల సోదరులు కూడా హాజరు కావాలని కోరుతున్నాను మూడో తారీకు నాడు ఉదయం 11:00గ నుండి సాయంత్రం 4:00గ వరకు ఈ కార్యక్రమం జంతర్ మంతర్ దగ్గర జరుగును అని మెదక్ జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు మూడవత్ అశోక్ నాయక్ మీడియం ముందు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు అశోక్ నాయక్ నిజాంపేట మండల్ నాయకులు గౌతం నాయక్ నరేష్ నాయక్ మాందాపూర్ తాండ ప్రెసిడెంట్ సురేష్ నాయక్ అరుణ్ నాయక్ చింటూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పి ఆర్ టీ యు తోనే సాధ్యం..**

# పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్



మంథని( ప్రశ్న న్యూస్ ) ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పి ఆర్ టీ యు టి ఎస్ తోనే సాధ్యం అని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ అన్నారు.మంథని మండల సభ్యత్వ నమోదులో భాగంగా వారు. హాజరై సభ్యత్వ నమోదును ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్ద శాతబ్దానికి పైగా ఉపాధ్యాయల సంక్షేమానికి పి ఆర్ టి యు టి ఎస్ పాటు పడుతుందని అన్నారు.ఈ ఎచ్ ఎస్ ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్యం ఇప్పించుటకు,డి ఎస్ సి - 2003 ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక శాఖలో ఉన్న ఫైల్ ను త్వరిత గతిన వేగవంతం చేసి పాతపెన్షన్ ఇప్పిస్తామని, సి పి ఎస్ ను రద్దు చేసి, పి ఆర్ సి కమిటీ ని ఏర్పాటు చేసి ఐ ఆర్ ను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మంథని మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఘుబాబు,రమేష్,రాష్ట్ర కార్యదర్శి కుమార్, జిల్లా కార్యదర్శులు సూర్య ప్రకాష్, సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాలు తనిఖీ



వాజేడు (ప్రశ్న న్యూస్ )తెలంగాణ చతిస్గడ్ సరిహద్దులో మావోయిస్టుల కట్టడికి పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు మావోయిస్టుల మూలలపై కన్నేయడంతో పాటు భౌగోళిక అనుకూలతలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టారు జులై 28 నుంచి ఆగస్టు 3 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు అమరవీరుల హారోత్సవాలు కొనసాగుతుండగా కట్టుదిట్టమైన నిగా పెంచారు ములుగు జిల్లా లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన వాజేడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకటేశ్వరరావు సిఆర్పిఎఫ్ బలగాలు జగన్నాధపురం వై జంక్షను సర్కిల్లో ముమ్మరంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు.

# సంపాదకీయం

## పబ్లిక్ పల్స్ కోసం పడరాని పాట్లు

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ రాష్ట్రంలోని అన్ని పార్టీల్లో టెన్షన్ మొదలైంది. అధికారమే లక్ష్యంగా తమ భవిష్యత్‌ను మలచుకునేందుకు 'సర్వే'ల బాటపట్టాయి. జనం ఏ పార్టీకి అనుకూలంగా ఉన్నారు?, ఏ నాయకుడి మీద వ్యతిరేకత ఉన్నది?, ఏ నేతను చేర్చుకుంటే పార్టీకి లాభముంటది? అవతలి పార్టీల మైనస్ ఏంటీ?, ప్రజలు ఎలాంటి పథకాలు కోరుకుంటున్నారు?, ప్రస్తుతమున్న పథకాలపై వారి వైఖరి ఎలా ఉన్నది? లాంటి అనేక అంశాలపై రిపోర్టు తెప్పించుకుంటున్నాయి. ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే మేనిఫెస్టోను తయారుచేసి ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నాయి.రాష్ట్రంలో ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అధికారంలోకి రావాలని యత్నిస్తుండగా ఎంఐఎం పార్టీ సీట్ల సంఖ్యను పెంచుకునేందుకు ఆరాటపడుతున్నది. సీపీఎం, సీపీఐ, వైఎస్ఆర్టీపీ, శివసేన, ప్రజాశాంతిపార్టీ, ఆప్, బీఎస్పీ, తదితర పార్టీలు మనుగడకోసం అష్టకష్టాలు పడుతున్నాయి. తరచూ ప్రజల మధ్యకు వెళ్లి ప్రభుత్వ విధానాలను ఎండగడుతున్నాయి. దాదాపు అన్ని పార్టీలు సర్వేలు చేయిస్తూ భవిష్యత్ ప్రణాళికలు రచిస్తున్నాయి.ప్రభుత్వం ఇంటెలిజెన్స్‌తో పాటు ప్రైవేటు ఏజెన్సీలతో సర్వేలు నిర్వహిస్తుండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సొంతంగా సైతం సర్వేలు చేయిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు కూడా ప్రజానాడిని తెలుసుకునేందుకు సర్వేలను ముమ్మరం చేశాయి. సర్వే రిపోర్టుల ఆధారంగా ప్రజల్లోకి వెళ్తున్నాయి. ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాలపైనా ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉందనే వివరాలను సైతం సేకరిస్తున్నాయి.గ్రామస్థాయిలో బలమైన నాయకులను తమ పార్టీల్లో చేర్చుకునే ప్రయత్నాలు చేస్తూనే తమ పార్టీ నుంచి నాయకులు ఇతర పార్టీల్లోకి జంప్ కాకుండా కట్టడి చర్యలు తీసుకుంటున్నాయి. పలువురికి ఆఫర్లు సైతం ప్రకటిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో తమపార్టే అధికారంలోకి వస్తుందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ సైతం ఆఫర్ ఇస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో గ్రామస్థాయి నుంచి చేరికలు ఊపందుకున్నాయి.మరోవైపు సామాజిక వర్గాలపైనా పార్టీలు దృష్టిసారించాయి. ఎన్నికల నోటిఫికేషన్ ముందే కులాల వారీగా సమావేశాలు నిర్వహించి వారి ఓట్లు పడేలా చర్యలు తీసుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం. అందుకోసం గ్రామాల్లో ప్రత్యేక కమిటీని సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది.సీఎం, కేటీఆర్‌లు 12 బడాసంస్థల ద్వారా ఎవరికి వారు ప్రతీ మూ డు నెలలకోసారి సర్వే చేయిస్తున్నారు. వారిరువురి నివేదికల ను పరస్పరం బేరీజు వేసుకుంటున్నారు. ఢోకా లేదు అనుకు న్న ఎమ్మెల్యేలను పిలిచి సర్వే రిపోర్టులను వారికి చూపిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఇబ్బందే? ఏ మాత్రం పనికిరారు అనుకున్న అభ్యర్థులకు సంబంధించి సీఎం కేసీఆర్, కేటీఆర్‌లు మౌనంగా ఉంటున్నారు. ఓపెన్‌గా ఉన్న విషయం చెప్పేస్తే పార్టీ ఫిరాయించే అవకాశం లేదా పార్టీ నిలబెట్టే అభ్యర్థిని ఓటమి పాలు చేసే అవకాశాలు ఉండడంతో అధిష్ఠానం వ్యూహాత్మక మౌనం పాటిస్తోంది. అయితే వారికి ఉన్న విషయం తెలిపేందుకు పార్టీ పెద్దలు కొత్త ఎత్తుగడ వేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చేయించిన సర్వేల్లో మీ పరిస్థితి ఇది అంటూ తెలంగాణ భవన్ నుంచి ఆయా ఎమ్మెల్యేలకు లీక్‌లిస్తూ పరోక్షంగా హెచ్చరిస్తున్నారు.సర్వే చేసి ఉన్న వాస్తవం తెలియజేయడంతోపాటు రాబో యే రోజుల్లో ఏఏ వ్యూహాలు పాటిస్తే విజయ తీరాలకు చేరుతారో స్పష్టం చేస్తామని, గతంలో తమ సంస్థ చేసిన సర్వే లు, వచ్చిన ఫలితాలు వివరిస్తూ ఏజెన్సీల నిర్వాహకులు ఎమ్మెల్యేల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదు. కాగా ఎన్నికలు సమీపిస్తుండడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సర్వే ఏజెన్సీలపై ఒత్తిడి తెస్తున్నారు.. అయితే పూర్తి స్థాయి లో పల్లెపల్లెనా జల్లె డ పట్టి నివేదిక రూ పొందించాలంటే కనీ సం 25 రోజులు పడుతుందని ఏజెన్సీ నిర్వాహకులు స్పష్టం చేస్తున్నా ఎమ్మెల్యేలు వినిపించుకునే పరిస్థితి లేదు. ఆత్మీయ సమ్మేళనా లు, ప్లీనరీలు పూర్తిచేశాం. దీంతో గ్రౌం డ్ లెవల్‌లో పరిస్థితి కొంత మెరుగుపడింది. ఇప్పుడు సర్వే చేసుకుంటే ఫలితం కొంత ఆశాజనకంగా ఉంటుంది. అంతకంటే ముందు సర్వే చేసుకుంటే ఫెయిల్ మార్కులు వచ్చి అది అధిష్ఠానం దృష్టికి వెళితే మొత్తానికే మోసం అన్న యోచనలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇంతకాలం సర్వేలకు దూరంగా ఉన్నారు.

అధికార పార్టీ ఎమ్మెల్యేల్లో ఎక్కువ మందికి ఫీడ్‌బ్యాక్ ఇచ్చే వ్యవస్థ, సమాచారాన్ని నిల్వ చేసుకునే వ్యవస్థ, శాఖలవారీగా సమాచారం, కార్యాలయ నిర్వహణ వంటి జాగ్రత్తలు లేకపోవడం మూలంగా ఎన్నికల ముందు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సర్వే సంస్థలు అభిప్రాయపడుతున్నాయి. ఎమ్మెల్యేల పరిస్థితి ఇలా ఉంటే తమ వారసులను ఎంపీ, ఎమ్మెల్యేగా రంగంలోకి దించాలనుకుంటున్న నేతలు వారి రాజకీయ భవిష్యత్ ఎలా ఉందో తెలుసుకోవడానికి సర్వేలను ఆశ్రయిస్తున్నారు. రాష్ట్ర ఏజెన్సీలాగానే కేంద్ర నిఘా ఏజెన్సీలు కూడా రానున్న రోజుల్లో రాజకీయ పరిస్థితులపై అంచనా వేస్తున్నాయి. తాజా పరిస్థితులన్నీ ఏ విధంగా ఉన్నాయి, ఏ పార్టీకి అనుకూలంగా ఉన్నాయి, ప్రస్తుతం ఉన్న అధికార పార్టీకి ఎక్కడ వ్యతిరేకత ఉంది, ఎమ్మెల్యేల బలాలు, బలహీనతలపై వివరాలు సేకరిస్తున్నాయి. వాటి నివేదికలను ఎప్పటికప్పు డు కేంద్రానికి నివేదిస్తున్నాయి.

ఆయా నియోజకవర్గాల్లో బీజేపీ తాజా పరిస్థితులను కూ డా అంచనా వేస్తున్నాయి. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు ప్రైవేటు సంస్థలతోపాటు ఇం టెలిజెన్స్ నివేదికలను ఎప్పటికప్పుడు తెప్పించుకుంటున్నారు. ప్రతీ మండలంలో 30 శాంపిళ్ల చొప్పున ప్రతీ నెల, ప్రతీ నియోజకవర్గానికి సంబంధించి సేకరిస్తున్నారు.
ఎన్నికలు సమీపించాక 10 రోజులకు ఒకసారి ఇంటెలిజెన్స్ నుంచి నివేదికలు తెప్పించుకునేందుకు రంగం సిద్ధం చేశారు. అంశాలవారీగా ఫీడ్‌బ్యాక్ కావాల్సిన సందర్భంలో ఎస్‌బీ (స్పెషల్ బ్రాంచ్) సిబ్బందిని వినియోగిస్తున్నారు. ఓటర్లను పోలింగ్ బూత్ వరకు తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

ఇతర ప్రాంతాల్లో ఉన్నవారిని సైతం తీసుకొచ్చే బాధ్యతలను ఎవరికి అప్పగించాలనే అంశాలను పరిశీలిస్తున్నారు. 15రోజులకు ఒకసారి సర్వే రిపోర్టులను పార్టీలకు సర్వే ఎజెన్సీలు అందజేస్తున్నాయి. వాటి అనుగుణంగానే అన్నిపార్టీలు ముందుకు సాగుతున్నాయి.

# ప్రకృతికి దూరమైతే రోగాలకు దగ్గరైనట్టే..

## అలా కావద్దంటే గ్రీన్ ప్రిస్క్రిప్షన్ పాటించాల్సిందే!

**మానవ జీవితం ఇప్పుడు యాంత్రికం. తినే తిండి, తాగే పానీయం, కట్టుకునే బట్టలు.. రసాయన మిళితం! ఫలితంగా ఆరోగ్యానికి దెబ్బ. ఆయువుకూ ప్రమాదం! పదేండ్లకే తెల్లజుట్టు, మూడుపదులకే ముఖానికి ముడుతలు, నలభై ఏండ్లకే జీవితం సమాప్తం! ప్రకృతితో మమేకమైతే ఈ సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. గ్రీన్ ప్రిస్క్రిప్షన్ పాటిస్తే అందమైన జీవితాలు మీ సొంతం అంటున్నారు నిపుణులు!**

హరితమార్గంలో వెళ్లాలి అంటే 'గ్రీన్ ప్రిస్క్రిప్షన్స్' తప్పక పాటించాలి. ఆరోగ్యకరమైన జీవనశైలికి, దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. కాబట్టే 'పచ్చని మందుల చీటీ' పాపులర్ అవుతున్నది. ఈ సూత్రాలను పాటిస్తే కొత్త జీవితాన్ని పొందవచ్చు అంటున్నారు నిపుణులు.

### హెల్త్ మేనేజ్‌మెంట్

ఆధునిక జీవనశైలి ఎంత సౌకర్యవంతమో అంతే ప్రమాదకరం. ఈ రోజుల్లో బీపీ, షుగర్‌లు చాలా సాధారణం అయిపోయాయి. క్యాన్సర్ మహమ్మారి చాపకింద నీరులా విస్తరిస్తున్నది. పదేండ్ల పిల్లలు కూడా మధుమేహానికి దగ్గరవుతున్నారు. క్యాన్సర్ మహమ్మారికి బలవుతున్నారు. హెల్త్ మేనేజ్‌మెంట్ ఉంటే ఈ పరిస్థితిలో మార్పు తీసుకురావచ్చు. మెడిసిన్‌తో కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే హెల్త్ మేనేజ్‌మెంట్ ఉద్దేశం. 'ద లాన్సెట్' జర్నల్ అధ్యయనం ప్రకారం కొవిడ్ సోకిన తర్వాత మూడేండ్ల వరకు కూడా దాని ప్రభావం ఉంటుంది. జీవన నాణ్యతను ప్రభావితం చేసి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు గురిచేస్తుంది. ఇలాంటి సమస్యలను హెల్త్ మేనేజ్‌మెంట్ ద్వారా పరిష్కరించుకోవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తున్నది. అందులో భాగంగా 'గ్రీన్ ప్రిస్క్రిప్షన్' సిఫారసు చేస్తున్నది.

### ప్రకృతి ఒడిలోకి

'గ్రీన్ ప్రిస్క్రిప్షన్' ముఖ్య ఉద్దేశం ప్రకృతికి దగ్గరవడం. ప్రకృతితో మమేకం కావడం ద్వారా వ్యాధి నివారణను సులభతరం చేయవచ్చు అంటున్నది ప్రపంచ ఆరోగ్య సంస్థ. ప్రకృతిని గొప్ప ఆరోగ్య వనరుగా డబ్ల్యూహెచ్ఓ అభివర్ణిస్తున్నది. 'గో బ్యాక్ టు నేచర్' అనే పిలుపును మొదటగా అందుకున్నది ఫిన్‌లాండ్ దేశస్తులు. నెలలో కనీసం పది గంటలపాటు ప్రకృతి ఒడిలో గడపడం అక్కడి సంప్రదాయంగా వస్తున్నది. అడవిలో ఉండేందుకు తగిన సౌకర్యం లేనివాళ్లు పార్కుల్లో గడుపుతున్నారు. ప్రస్తుతం న్యూజిలాండ్, యునైటెడ్ కింగ్‌డమ్, జపాన్, కెనడా, కొలంబియా వంటి దేశాల్లో గ్రీన్ ప్రిస్క్రిప్షన్‌ను డాక్టర్లు అమల్లోకి తీసుకొచ్చారు. పచ్చని పచ్చికబయళ్లు భౌతికంగా, మానసికంగా సాంత్వన చేకూర్చి ఆరోగ్యవంతమైన జీవితాన్ని పెంపొందిస్తాయని ఆయా దేశాల నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### అంటే ఏమిటి?

గ్రీన్ ప్రిస్క్రిప్షన్ అంటే హరిత పరిసరాల్లో గడపడం ఒక్కటే కాదు. పార్కుల్లో నడవడం, పర్వతాలను ఎక్కడం, అటవీస్నానం, నీటితో కాలక్షేపం, బోటింగ్, పూలపాన్పుపై పడుకోవడం, చెప్పులు లేకుండా గడ్డిలో నడవటం వంటివన్నీ దీంట్లో భాగమే. స్నేహితులతో కలిసి ఫైర్ క్యాంప్‌లకు వెళ్లడం, శుభ్రంగా తినడం, వ్యాయామం చేయడం కూడా గ్రీన్ ప్రిస్క్రిప్షన్‌గానే పేర్కొంటున్నారు. ప్రధానంగా సామాజిక సమూహాలలో చేరడాన్ని ప్రిఫర్ చేస్తున్నారు. కొత్తవారు, అంతగా పరిచయం లేని సహోద్యోగులతో స్నేహం ఏర్పరుచుకోవడం, కుటుంబంతో ఎక్కువ సమయం గడపడం, పెంపుడు జంతువులను మచ్చిక చేసుకోవడం సామాజిక సమూహంలో భాగం. ఈ ప్రిస్క్రిప్షన్‌ను పాటిస్తే ఎలాంటి ఔషధాలు లేకుండానే అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చు. ఊపిరితిత్తుల వ్యాధులు, మధుమేహం, రక్తపోటు, మానసిక వ్యాధులు, నిద్ర రుగ్మతలు, అర్థంలేని ఆందోళనలు వంటి సమస్యలకు ప్రకృతి వైద్యమే ఔషధం అంటున్నారు డాక్టర్లు.

### అరణ్య స్నానం

ట్రీట్‌మెంట్ ప్లాన్‌లో భాగంగా కొందరు జాతీయ ఉద్యానవనాలు, సముద్ర తీరాలు, చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తున్నారు. మీరట్‌కు చెందిన ఇంటర్నల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ సురేశ్ సహాయ్ తన రోగులకు ఇటీవలే గ్రీన్ ప్రిస్క్రిప్షన్‌లు రాయడం మొదలుపెట్టాడు. ప్రకృతి చెంత సేదతీరడం వల్ల ఎండోక్రైనాలాజీ



వ్యవస్థ ప్రభావితం అవుతుందట. డాక్టర్ సహాయ్ రాసిన గ్రీన్ ప్రిస్క్రిప్షన్‌ను ఫాలో అయిపోయి.. మధుమేహం, థైరాయిడ్, ఎముకల వ్యాధి, వంధ్యత్వం వంటి సమస్యలు తగ్గినవాళ్లు చాలామందే ఉన్నారు. దేశంలోని దాదాపు 70 దాకా జాతీయ ఉద్యానవనాలు హాట్‌స్పాట్‌లుగా మారాలని సహాయ్ చెబుతున్నారు. దక్షిణ కొరియాలో సంప్రదాయంగా కొనసాగుతున్న 'అటవీ స్నానం', అమెరికాలోని 'పేషెంట్ పార్క్'లు మన కల్చర్‌లో కూడా భాగం కావాలనేది సహాయ్ ఆకాంక్ష. వీటివల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందని చెబుతున్నారు. రోజూ కాసేపు పచ్చదనాన్ని చూస్తూ కోర్చోవడం వల్ల నేత్ర ఆరోగ్యం మెరుగుపడుతుందని, చింతలూ చికాకులూ తొలగిపోతాయని మనవాళ్లు ఎప్పటి నుంచో చెబుతున్నారు. మనమే పెడచెవిన పట్టాం. ఆ ఫలితం అనుభవిస్తున్నాం. ఇప్పటికైనా మారిపోదాం. అడవికి పోదాం. ఒంటరి జీవితాలకు సామాజిక సంబంధాలు, ప్రకృతి సహవాసంతోపాటు సహజత్వాన్ని ఆస్వాదించడం కూడా గ్రీన్ ప్రిస్క్రిప్షన్‌లో భాగంగా చేర్చారు వైద్యులు. ఉదాహరణకు పట్టణాల్లో తగినంత సూర్యకాంతి లభ్యం కాదు. కానీ భానుడి కిరణాలు మన ఆరోగ్యానికి చాలా అవసరం. మెదడులో సెరటోనిన్ అనే రసాయనం ఉత్పత్తి కావాలంటే కచ్చితంగా సహజమైన సూర్యరశ్మి కావాల్సిందే అంటున్నారు ఢిల్లీకి చెందిన లైఫ్ కోచ్ మృదులా రామన్. ఒంటరి జీవుల్లో గుండె సంబంధ సమస్యలు వస్తాయనీ.. గ్రీన్ ప్రిస్క్రిప్షన్‌లను పాటిస్తే ఆ తీవ్రతను తగ్గించుకోవచ్చంటున్నారు. డిప్రెషన్ నుంచి త్వరగా బయటపడేసే శక్తి ప్రకృతికే ఉందని అంటున్నారు. ఆలస్యమెందుకు.. పచ్చని ప్రపంచానికి చుట్టాలుగా వెళ్దాం పదండి.

# నెట్ బ్యాలెన్స్ ఉందని సోషల్‌మీడియాను ఇష్టమొచ్చినట్టు వాడుతున్నారా?

## ముందు ఈ విషయాలు తెలుసుకోండి

దారిలో ముక్కూమొహం తెలియని వ్యక్తి తారసపడి మన ఊరూ పేరూ అడిగితే.. ఎగాదిగా చూస్తాం! 'నీకెందుకు చెప్పాలి?' అని నిలదీస్తాం. అతగాడు రెట్టించి అడిగితే తోక తొక్కిన తాచులా మనమూ రెచ్చిపోతాం! ఇంతవరకు బాగానే ఉంది, అదే స్మార్ట్‌ఫోన్‌లో మాత్రం అడిగిందే తడవుగా వ్యక్తిగత సమాచారం షేర్ చేస్తాం! 'ఎక్కడ మర్చిపోతామో' అని పాస్‌వర్డ్‌కు 'రిమెంబర్' ఆప్షన్ ఎంచుకుంటాం!! మన ఏమరుపాటు గ్రహపాటుగా మారే ప్రమాదం ఉంది. వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించి పరిష్కరించలేని సమస్యలు సృష్టించే స్క్రాపర్లు వెబ్ దునియాలో ఎందరో ఉంటారు. ఈ సమాచార చోరుల బారిన పడొద్దంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి.
'అలో.. అలో.. అలో..' ఇది ముత్యాలముగ్గులో వెరైటీ విలనిజాన్ని పండించిన రావు గోపాల రావు డైలాగు కాదు. ఏదైనా యాప్ డౌన్‌లోడ్ చేసే క్రమంలో.. అది ఏ పర్మిషన్ అడిగినా అలో చేసేస్తాం. జీవన ఆధారంగా భావించే ఆధార్ నంబర్‌నూ మారు ఆలోచన లేకుండా ఎంటర్ చేస్తాం. టోపీ పెడుతున్నాడని గ్రహించలేక ఓటీపీ చెప్పేస్తాం! అంతేకాదు, వివిధ వెబ్‌సైట్లలో, యాప్‌లలో మనం ఎంటర్ చేసే వ్యక్తిగత వివరాల తాలూకు సమాచారం కుకీస్‌లో అలాగే ఉండిపోతుంది. ఆ కుకీస్ అంతర్ధానమయ్యేలోపు అందులోని డేటానంతా లాగేసే సమర్థులైన వ్యక్తులు ఆన్‌లైన్‌లో పొంచి ఉంటారు. ఇందుకోసం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ టూల్స్ అభివృద్ధిపరచి విస్తుపోయేలా చేస్తున్నారు. ప్రత్యేకంగా సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. దేవుడు సర్వాంతర్యామి అన్నట్టుగా డేటా స్క్రాపింగ్ ఇస్మార్ట్ ప్రపంచంలో అంతటా విస్తరించి ఉంది. ఫోన్‌లో, సామాజిక మాధ్యమాల్లో, కుకీస్‌లో ఇలా ఉన్న మన సమాచారమంతా దోచుకుంటుంది. కొన్ని అధికారిక వ్యవస్థలు అత్యవసర పరిస్థితుల్లో ఇలా డేటా కావాల్సి వస్తే చట్టపరమైన అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ, చాలా డేటాను అమ్ముకోవడమే వ్యాపారంగా పెట్టుకుని సగటు మనిషి చరిత్రను తమ గుప్పిట బంధిస్తున్నారు కొందరు!



### సోషల్ మీడియాలో..

తన ఆనందాలు, ఆవేశాలు, ఆలోచనలు ఎప్పటికప్పుడు ప్రపంచంతో పంచుకోవాలని చాలామంది సోషల్ మీడియాలో తెగ యాక్టివ్‌గా ఉంటుంటారు. అది తప్పేం కాదు. కానీ, సరైన సెక్యూరిటీ సెట్టింగ్స్ చేసుకోకుండా సామాజిక మాధ్యమాల్లో విహరిస్తూనే ఉంటారు. ఇదే అదనుగా ఫేస్‌బుక్, ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్ తదితర ప్లాట్‌ఫామ్‌ల నుంచి సమాచారాన్ని తేలికగా సంగ్రహిస్తుంటారు స్క్రాపర్లు. ప్రొఫైల్స్, వారిని ఫాలో అయ్యేవారి వివరాలు, వాళ్లు చేసిన పోస్టులు, కామెంట్లు ఒకటేమిటి అందులో పోస్ట్ చేసిన ప్రతి చిన్న విషయాన్ని చేజిక్కించుకొని దాంతో ఈ పద్ధతుల్లో చెడుగుడు ఆడుకుంటారు..

# ఇండియాస్ లాస్ట్ టీ కప్..

## ఇక్కడ ఛాయ్ తాగితే అన్నీ మరిచిపోవాల్సిందే!

'చిటారు కొమ్మన మిఠాయి పొట్లాన్ని' వాటంగా అందుకోవడం ద గ్రేట్ గిరీశానికి మాత్రమే చెల్లింది కానీ, అది అందరికీ సాధ్యమయ్యే పని కాదు! అలాగని దిగులు పడకండి. మీ కోసం చిటారు కొండన మిఠాయిని మరిపించే మేటి టీ సదా సిద్ధంగా ఉంటుంది. దాన్ని రుచి చూసి ఏదో ఘనత వహించిన భావనకు లోనైతే మన పొరపాటు! ఆ సేతుహిమాచలం దేశాల సరిహద్దులు పంచుకునే ఎల్లల్లోనూ ఎల్లవేళలా లభ్యమయ్యే ఏకాక్షరికే ఈ ఘనత దక్కుతుంది. కశ్మీరు లోయలో, కన్యాకుమారిలో ఓ చుక్క మామా అనగానే టీ చుక్క గొంతును పావనం చేస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే మన భారతావనిలో మనుషులు మసిలే ప్రతి నెలవులోనూ తేనీరు నిరంతరాయంగా మసులుతూనే ఉంటుంది. ఇంత ఉపోద్ఘాతం చెప్పుకొచ్చింది దేనికంటే.. భారతదేశం చిట్టచివరి గ్రామంగా పేరున్న 'మానా'లో 'ఇండియాస్ లాస్ట్ టీ షాప్' చిత్తరువులు ఇటీవల టీ కన్న ఘాటుగా వైరల్ అయ్యాయి! ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఉంటుంది మానా. ఇక్కడికి చేరుకోవాలంటే బదరీనాథ్ దాటుకొని వెళ్లాలి. మంచుకొండల నడుమ టిబెట్‌తో సరిహద్దు పంచుకున్న మానా సొగసును చూస్తూ ఏమనాలన్నదీ మర్చిపోతాం. ప్రకృతికాంత అంత మనోహరంగా ఉంటుందిక్కడ. చక్షువులతో సౌందర్యాన్ని ఎంత జుర్రుకున్నా.. ముముక్షువుల తపోనిష్ఠను సైతం కాసేపు ఆపేలా చేసే ఉష్ణోదకాన్ని సేవిస్తే గానీ, అక్కడి చలిపులి పంజా నుంచి తప్పించుకోలేం. సముద్ర మట్టానికి దాదాపు 10,560 అడుగుల ఎత్తులో ఉన్న మానాలో ఓ గిరి పాదంలో, దారి మలుపులో ఉంటుందీ 'చివరి టీ కొట్టు'. రివ్వున వీచే చలిగాలిని గేలి చేస్తూ కుంపటిపై నిరంతరం గరమ్ గరమ్ చాయ్ కాగుతూనే ఉంటుంది. మరుగుతున్న ఏకాక్షరి కొండగాలి హోరుకు వంతపాడుతూ పురాణాల్లో వర్ణించినట్టుగా క్షీరసాగర మథన వేళ పుట్టిన కోలాహలాన్ని గుర్తుకుతెస్తుంది. జేబులో కాసుల్లేవని కంగారొద్దు! ఈ చివరి టీ అంగడిలోనూ ఆన్‌లైన్ పేమెంట్ అవకాశం ఉంది!!



# పౌష్టికాహారమే ధ్యేయంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం

**- నేటి నుండి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం**

**- కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్**

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో మెనూ మారిందని. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహార పదార్థాలను విద్యార్థులకు రోజుకో వెరైటీతో కూడిన మెనూ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిందని.దీంతోపాటు వారంలో మూడు రోజులు కోడిగుడ్లు మరో మూడు రోజులు రాగిజావ మెనూతో విద్యార్థుల కడుపునిండా పౌష్టికాహారాన్ని అందిస్తూ ఇంటిని మరిపిస్తున్నారని అన్నారు. హాఫీజ్ పెట్ ,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్నపూర్ణ క్యాంటీన్ ద్వారా ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న మధ్యన భోజనం కార్యక్రమంలో భాగంగా హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ మరియు మాదాపూర్ డివిజన్ పరిధిలోని చంద్ర నాయక్ తండా ప్రభుత్వ పాఠశాలల్లో పాల్గొని విద్యార్థులకు భోజనం వడ్డించి,వారితో కలిసి ముచ్చటించారు. కార్పొరేట్ మాట్లాడుతు మధ్యాహ్న భోజనం ప్రతి విద్యార్థికి అందేలా ప్రధానోపాధ్యాయులు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారని.ఈ విద్యా సంవత్సరం ప్రారంభ రోజు జూన్ 12వ తేదీ నుంచే కొత్త మెనూను అమలు చేస్తు,విద్యా దినోత్సవం సందర్భంగా రాగిజావ కార్యక్రమాన్ని సైతం ప్రారంభించడాం జరిగిందని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడా రాజీపడేది లేదు.గత ప్రభుత్వాల హయాంలో విద్యార్థులకు దొడ్డు బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించేవారు.దీంతో ఆ భోజనం తినలేక చాలామంది విద్యార్థులు స్కూళ్లకు రాకపోవడంతో చదువు మధ్యలో బాల కార్మికులుగా మిగిలి పోయేవారు.వీటన్నింటిని నిశితంగా పరిశీలించిన ముఖ్యమంత్రి శ్రీ.కేసీఆర్ గారు విద్యార్థులు భావిభారత పౌరులుగా ఎదగాలని,వారికి ఆకలికేకలు తెలియకూడదనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారు.దీంతో పాఠశాలల్లో హాజరుశాతం పెరిగి విద్యార్థులు క్రమం తప్పకుండా వస్తున్నారని, ఇప్పటికీ ఈ పథకం ద్వారా ఎందరో విద్యార్థులకి లబ్ధి చేకూరుతున్నదని అన్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు ఉదయం 10:30 గంటల సమయంలో హెచ్ఎం వద్ద నుంచి ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారనే సమాచారాన్ని తీసుకుంటారని.విద్యార్థుల హాజరు ఆధారంగా వంట చేసి భోజన సమయానికి అందించాల్సి ఉంటుందని,ఆ రోజు పాఠశాలకు వచ్చిన విద్యార్థుల సంఖ్య ఆధారంగా సరిపడా నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ఈ విధానం చాలా బాగా ఉపయోగపడుతున్నదని ,విద్యార్థుల సంఖ్య తెలుసుకోకుండా



వంటలు చేయడం ద్వారా భోజనాలు ఎక్కువ,తక్కువ కావడం జరిగేది,దీంతో వండిన పదార్థాలు పడేయాల్సిన పరిస్థితి.ఇలాంటి వాటిని సంస్కరిస్తూ సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టితో విద్యాశాఖ అధికారులతో పలుమార్లు చర్చించి మధ్యాహ్న భోజనంలో కీలకమార్పులు చేశారు.వీటిల్లో ప్రధానంగా విద్యార్థుల హాజరుతో వంట వండి వడ్డించడం అద్భుతంగా ఉంది.దీంతో పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్, హన్య నాయక్, నరసింహ, శ్రీనివాస్ ,రాందాస్, దానియేలు రామాంజనేయులు, మహేశ్వరరావు, సీతారాం, అశోక్, యాదగిరి ,రవి తదితరులు పాల్గొన్నారు.

# రాగిజావతో పిల్లల మానసిక దృడత్వం, జ్ఞాపకశక్తి పెరుగుతుంది



కోయిల కొండ (ప్రశ్న న్యూస్) విద్యార్థులకు మానసిక స్థితి దృడంగా ఉండాలంటే మంచి పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలని సూరారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయురాలు నిర్మలాదేవి అన్నారు. కోయిలకొండ మండల పరిధిలోని సూరారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠలాలలో పిల్లలకు మధ్యాహ్న భోజన సమయంలో రాగిజావ



అందించిన సందర్భంలో మాట్లాడుతు పిల్లలకు మంచి పోషక విలువలున్న రాగి జావ ఆరోగ్యానికి ఎంతో మంచిదని రోజ ఉదయాన్న రాగి జావ తాగితే ఎన్నో రుగ్మతలకు చెక్ పెట్టవచ్చనే తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ బి. రాంమోహన్ మాట్లాడు శరీరంలోచలువని పెంచేందుకు మన పూర్వీకుల జావను తయారు చేసుకుని తాగేవారు. పాఠశాలల్లో వారంలో మూడు రోజులు పిల్లలకు రాగిజావ ఇవ్వాలనే ప్రభుత్వ సంకల్పం ఎంతో గొప్పదని, దీంతో పిల్లలు ఎంతో ఉత్తేజితులవుతారని తెలిపారు. ఈ రాగిజావను కాలంతో సంబంధం లేకుండా తాగవచ్చని తెలిపారు. రాగి జావ తీసుకోవడంలతో పిల్లలో మానసిక దృడత్వం పెరిగి జ్ఞాపక శక్తి పెంపొందుతుందని తెలిపారు. అలాగే రాగిజావ యొక్క ఉపయోగాలను వివరిస్తు

1. ఇందులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. దీనివల్ల ఎముకలు దృఢంగా ఉంచడంతో ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రోటీన్లు, విటమిన్లు, ఏ,బీ,సీ ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. 2. రాగి జావ రోజూ ఉదయం తాగడం వలన జీర్ణశక్తి మెరుగుపడుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది.3. రాగుల్లో మినరల్స్ కూడా ఎక్కువగా ఉంటాయి. మిగిలిన ధాన్యాల్లో కంటే ఇందులో కాల్షియం 5-30శాతం ఎక్కువగా ఉంది. ఇందులో ఫాస్పరస్, పోటాషియం, ఐరన్ కూడా ఎక్కువగా ఉన్నాయి.4 . కాల్షియం సప్లిమెంట్ తీసుకునే బదులు రాగులు తినడం మంచిది. వీటిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారతాయి. అందుకే వయసు పెరిగిన వారు.. చిన్నపిల్లలు వీటిని రెగ్యులర్‌గా తీసుకోవాలి.5. రాగి జావ తాగితే రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చు.6. ఎదిగే పిల్లలకు బాగా ఉపయోగపడుతుంది. మెదడు చురుగ్గా ఉండటానికి సహాయపడుతుంది.7. రాగుల్లో ఎక్కువగా పీచు పదార్థాలు ఉన్నాయి. కావున వీటివల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండటమే కాక, పేగులలో పుండ్లు, అతిసార, పెద్ద పేగు కాన్సర్ నుంచి రక్షణ లభిస్తుంది. బరువును కూడా తగ్గిస్తాయి.

8. రాగులలో రక్తంలోని కొలెస్ట్రాల్‌ను నియంత్రించి గుండెను రక్షిస్తాయని పేర్కొంటున్నారు. రక్త ప్రసరణ మంచిగా జరుగుతుంది బీపీ షుగర్ అదుపులో ఉంటాయి9.రక్తహీనత సమస్యను దూరం చేస్తాయి. నాడీ వ్యవస్థ పనితీరును పెంచుతాయి. ఎముకలు ధృడంగా ఉంచడమే కాకుండా కండరాలకు బలం చేకూరుతుంది.10. యాంటీ-బాక్టీరియల్ గుణాలు రాగుల్లో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి, ఫుడ్ పాయిజనింగ్ కీ, టైఫాయిడ్ లాంటి జ్వరాలకీ, సెల్యులైటిస్ లాంటి స్కిన్ ఇన్ ఫెక్షన్స్ ఉన్నప్పుడు వీటిని జావలా చేసుకుని తాగడం వల్ల ఆ సమస్య నుంచి బయటపడొచ్చని తెలిపారు. ఈ సందర్బంలో పాఠశాల ఉపాధ్యాయులు కిషన్, వెంకట్రాముడు, మంగమ్మ, సంతోష్ జీ, మల్లీకార్జన్ పాల్గోనగా మద్యాహ్న భోజనం తయారుచేసే మహిళలకు చీరలు, పిల్లలకు పెన్నులను అందజేసారు.

# ద్వితీయ శ్రేణి కాదు ? తెలంగాణ పౌరులుగా గుర్తించాలి సీవీఎం డిమాండ్

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)గత కొన్నేళ్లుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసి లో విలీనం చేయాలని అలుపెరుగని పోరాట బాట పట్టారు కంటో న్మెంట్ వికాస్ మంచ్.తెలంగాణ గడ్డ ఎన్నో ప్రజాపోరాటాలకు అడ్డ.స్వాతంత్ర్యం రాకముందు నుంచే తెలంగాణ ముద్దుబిడ్డలు ఎన్నో పోరాటాలు చేశారు. నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజాద్యుమాలు చేసి నవాబుల గోరీలు కట్టిన స్వాతంత్ర్య సమర యోధులు లెక్కకు మించి ఉన్నారు.అదే పోరుబాటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణ విముక్తి కావాలని కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2001లో టిఆర్ఎస్ ఉద్యమ పార్టీ నిఏర్పాటు చేసి నాలుగున్నర కోట్ల ప్రజలను ఉద్యమం వైపు అడుగులు వేయించారు.ఆ ఉద్యమ ఫలితమే 2014, జూన్ రెండో తేదీన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించింది, నేడు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతూ అందరికీ ఆదర్శంగా నిలిచింది.వీటి అన్నింటినీ స్ఫూర్తిగా తీసుకొని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న (పౌరులు) మేధావులు రక్షణ శాఖ తో అమీ తుమీ అంటూ ప్రజా పోరాటానికి సిద్ధం అయ్యారు.ఈ నేపథ్యం లో బోర్డు పరిధిలో ప్రజలు రెండువ తరగతి ప్రజలు లాగా జీవిస్తున్నారని,కనీస మౌలిక సదుపాయాల విషయంలోను స్థానిక అటానామ్స్ లోకల్ మున్సిపల్ బాడీ విఫలం అయిందని పలు సందర్భాల్లో వివిధ పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులకు మేమరెండాలు అందజేసిన దాఖలాలు కోకొల్లలు.అలాగే దేశంలో ఉన్న అరవై రెండు కంటోన్మెంట్ లు ఒక్కొక్కటిగా

స్థానిక మున్సిపాలిటీ లో విలీనం అవుతున్న విషయం అందరికి తెలిసిందే. మొన్నీ మధ్య చట్టసభల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ పై చర్చ వాడి వేడి గా కొనసాగిన విషయం తెలిసిందే.స్థానిక పోరాటాలు, హౌస్ లో లేవనెత్తున్న అంశాలను దృష్టిలో పెట్టుకొని రక్షణ శాఖ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న "బీ టూ" క్లసిఫేషన్ నీ వీలైనంత త్వరగా స్థానిక జిహెచ్ఎంసి లో విలీనం చేయాలని ఆలోచనలో ఉంది.ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ వికాస్ మంచ్ ఆధ్వర్యంలో నిన్న మంగళవారం "లీ ప్యాలెస్"లో జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ పద్దెనిమిది అంశాలను అమలు చేయాలని తెలంగాణ సర్కార్ ను డిమాండ్ చేస్తున్నారు.కంటోన్మెంట్ సివిల్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసి తరహాఅభివృద్ధి చేయాలని.జిహెచ్ఎంసి లో సియస్టీ ప్రాంతాన్ని ప్రత్యేక సర్కిల్ గా ప్రకటించాలి.ఈ ప్రాంతం అభివృద్ధి కి సుమారు ఇరవై ఐదు వేల కోట్ల రూపాయలు స్పెషల్ ప్యాకేజ్ కింద నిధులు మంజూరు చేయాలి.అలాగే పది సంవత్సరాల కాల పరిమితి నిబంధనను ఏర్పాటు చేయాలి.జిహెచ్ఎంసి లో విలీనమైన భూములను పై ప్రత్యేక బోర్డు ను ఏర్పాటు చేయాలి.స్థానిక పౌరుల ప్రాధాన్యతను , అభివృద్ధిని, బోర్డు పరిధిలో ఉన్న భూములను దృష్టిలో పెట్టుకొని సక్రమంగా ఉపయోగించుకోవాలి . బోర్డు పరిధిలో దశాబ్దాలుగా ఆవాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి ఇంటి పట్టాలు, భూమి పై హక్కు కల్పించాలి.కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్న"సీ"ల్యాండ్ లో నిరుపేదల కోసం హౌసింగ్ స్కీం కింద డబుల్ బెడ్ రూం వలే గృహనిర్మాణ పథకాన్నిఅమలు చేయండి.బోర్డు ఇంజనీరింగ్ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలి, జిహెచ్ఎంసి తరహాటౌన్ ప్లానింగ్ విధానం అమలు చేయాలి.స్థానిక టిపీటి 11% నుంచి 7:5% శాతానికి తగ్గించాలి. కంటోన్మెంట్ ప్రాంతంలో ఎస్ఎన్డిపీ ద్వారా నాలాలు అభివృద్ధి చేయాలి.అలాగే ఎస్ఆర్డిపి ద్వారా రహదారులు అభివృద్ధి,జెబిఎస్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు



మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి.విద్యవంతుల కోసం ఐటీ కారిడార్ ఏర్పాటు, మంచి నీటి సరఫరా వ్యవస్థనుపునరు ద్ధరించాలి.స్థానిక పౌరులు కోసం ఉన్నత విద్య సంస్థలు,పేద ప్రజల కోసం మల్టీపర్పస్ ఆసుపత్రులు, సామాజిక ఫంక్షన్ హాల్స్, క్రీడమైదానాలు, ఓపెన్ జిమ్ములు, చిల్డ్రన్ పార్కులు, ఇండోర్ స్టేడియం, మహిళా సాధికారత కోసం మహిళా స్వశక్తి భవనాలు నిర్మించాలని కంటోన్మెంట్ వికాస్ మంచ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వినతి పత్రం తెలంగాణ సిఎం కేసిఆర్, ఐటీ, మున్సిపల్ శాఖమంత్రి కేటిఆర్, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంత కుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, అడిషనల్ సెక్రటరీ వి.సైదా కు అందజేశారు.

# బోయిన్పల్లి మార్కెట్లో సెక్యూరిటీ టెండర్ని రద్దు చేయాలి.?

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డులో సెక్యూరిటీ టెండర్ని రద్దు చేయాలని అలాగే ఎంపిక శ్రేణి అధికారి,పాలకమండలి కి శతకోటి దండాలు.దయచేసి మా విన్నపాలు వినండి.మీ తీసుకునే నిర్ణయాలు రైతులకి ,యార్డులో కమీషన్ ఏజెంట్లకు, ఖరీదు దారులకు ఆమోదం యోగ్యంగా ఉండాలి గానీ, అందరినీ ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉండకూడదని కోరుతూ సికింద్రాబాద్ కూరగాయల కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ మొన్నఅధికారులకు లేఖ అందజేసింది.గతంలో పదుల సంఖ్యలో కార్యదర్శి కిసెక్యూరిటీ సిబ్బందితో ప్రతి రోజూ ఎదురౌతున్న ఇబ్బందులు లేఖ రూపంలో అందజేసిన దాఖలాలు కోకొల్లలు.ఇంత పెద్ద మార్కెట్లో అనుభవం లేని కాంట్రాక్టర్తో, సిబ్బంది తో విధులు నిర్వహించడం సరైన విధానం కాదన్నారు.అలాగే టెండర్ సొంతం చేసుకున్న కాంట్రాక్టర్ అగ్రిమెంట్ లో మాత్రం పన్నెండు మంది నిచూపిస్తూ, ఫీల్డ్ లో మాత్రం ఏడుగురి తో సర్దుతూ చేతులుదులుపుకుంటున్న విషయం పదే పదే అధికారుల దృష్టికి తెచ్చిన చర్యలు తీసుకోకపో వడం దురదృష్టకరం అని ఆవేదనను వ్యక్తం చేశారు సికింద్రాబాద్ కూరగాయల కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు సోమదేవంధర్ రెడ్డి.అసలు ప్రతి రోజూ మార్కెట్లో ఎంత ట్రాఫిక్ జామ్ అవుతోందా అధికారులకు తెలిసినా విషయమే, కొన్ని సందర్భాల్లో రైతు పంపిన సరుకు దుకాణాల వద్దకు ట్రాఫిక్ జామ్ వల్ల మధ్యలోనే ఇరుక్కు పోవడంతో పలువురు కమీషన్ ఏజెంట్లు అధికారుల కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చిన స్పందించిన సంఘటనలు ఎన్నో మరెన్నో.ఇక సదరు కాంట్రాక్టర్ సిబ్బంది అయితే అంతే సంగతులు.సెక్యూరిటిసిబ్బందిలో సమన్వయలోపం, సమయస్పూర్తితో వ్యవహరిచ కపోవడం, ముఖ్యంగా వారు చేసే పని పట్ల అవగాహన లేకపోవడం,మార్కెట్లో నిత్యం రథచక్రాలు గమ్యస్థానం చేరక ట్రాఫిక్ అష్టాద్రిగబంధంలో ఊపిరి ఆడక అయోమయంలో సమస్య పడుతుందని సదరు కమీషన్ ఏజెంట్ల ఆవేదనను సోమ దేవేందర్ రెడ్డి వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సమస్యప ట్ల అధికారులు, పాలకమండలి సంయుక్తంగా చర్చించి 27/07/23 న జరిగిన సెక్యూరిటీ టెండర్ ను యుద్ధప్రాతిపదికన రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవాలని, అలాగే కొత్త టెండర్ ద్వారా సుమారు ఇరవై మంది సెక్యూరిటీ సిబ్బంది ఉండేటట్లు చూడాలిని, లేని పక్షంలో మార్కెట్లో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోందా , అదిగాక అమావాస్య ముందు అరవెల్స్ భారీగా మార్కెట్ యార్డు కు తరలిరావడం అప్పుడు డబుల్ మార్కెట్తో ట్రబుల్స్ తప్పవన్న విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తే బాగుంటుంది, లేకపోతే పూర్తి బాధ్యత ఎంపిక శ్రేణి అధికారి, పాలకమండలి బాధ్యులు అవుతారని, అవసరమైతే ఈ సమస్య సంబంధింతవ్యవసా య శాఖ సంచాలకులు, మంత్రి వర్యుల దృష్టికి తీసుకువెళ్లాల్సిన పరిస్థితి మాకు కలిపించందుఅని అంటున్నారు బోయిన్పల్లి కమీషన్ ఏజెంట్లు.పాలకమండలి ఛైర్ పర్సెన్ వివరణ : సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్లు అసోసియేషన్ లేఖ లో ఉన్న అంశం వాస్తవమే, మార్కెట్ అధికారులు, పాలకమండలి సంయుక్తంగా ఆలోచిస్తున్న విషయం కూడా అదేనంటూ, మార్కెట్లో నిత్యం ట్రాఫిక్ జామ్అవుతుంది నిజమేనని,ఆ సమస్యకు చెక్ పెట్టాలంటే,


THE SECUNDERABAD VEGETABLE COMMISSION AGENTS ASSOCIATION

సెక్యూరిటీ సిబ్బందిని పెంచాల్సిందే అంటున్నారు ఛైర్ పర్సెన్ రాగిరి హారిక.బోయినల్పి మార్కెట్ ఎంపిక శ్రేణి అధికారి జె.సత్యనారాయణతో చర్చించడం జరిగింది,గత కొన్నేళ్లుగా బోయిన్పల్లి మార్కెట్ని పట్టి పీడిస్తున్న ట్రాఫిక్ సమస్యను మార్కెటింగ్ సంచాలకులకుతెలియజేసి టెండర్ ఎమౌంట్ని పెంచి, అలాగే సిబ్బంది సంఖ్య కూడా ఇరవై కి పెంచే విధంగా చర్యలు తీసుకునేలాకమిటీ ప్రయత్నం చేస్తుంది అన్నారు బోయిన్పల్లి మార్కెట్ ఛైర్ పర్సెన్ రాగిరి హారిక.

# కాంగ్రెస్ ను విమర్శించే అర్హత రేగా కాంతారావు కు లేదు : కణితి కృష్ణ

**నియోజకవర్గంలో అవినీతి అక్రమాలకు**

**కేరాఫ్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) కొత్తగూడెంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు పై పినపాక నియోజకవర్గ సీనియర్ నాయకులు కణితి కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన రేగా కాంతారావు బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయి నేడు అధికార పార్టీ లేకుంటే పినపాక నియోజకవర్గ అభివృద్ధి జరగదేమో అన్నట్టు మాట్లాడటం విడ్డురమని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ అన్నారు.

రేగాకు ప్రజా క్షేత్రంలో రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. పినపాక అభివృద్ధి విషయంలో రేగా చెప్పేవన్నీ అబద్దాలని కాంతారావు వల్ల అభివృద్ధి చెందింది కేవలం ఆయన, ఆయన అనుచరులు మాత్రమే అన్నారు. భూకబ్జాలు, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా ఇవి తప్పితే వేరే అభివృద్ధి జరిగింది లేదని అధికారుల అండతో రేగా అనుచరులు చేస్తున్న అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారు. పినపాకలో ఎటువంటి అభివృద్ధి చేయలేక పోవడం వల్లే సమాధానం చెప్పకుండా రౌండ్ టేబుల్ సమావేశం నుంచీ పారిపోయారన్నారు ఇది ముమ్మాటికి జగమెరిగిన సత్యమని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని తన హయాంలో జరిగినట్టుగా సోషల్ మీడియాలలో రౌండ్ టేబుల్ సమావేశాలలో తన అనుచరుల ముందు తప్పుడు ప్రచారాలు చేయడం అది టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రేగకాంతరావు కె చెల్లిందన్నారు. పేదలకు అండగా ఉండేది కాంగ్రెస్ మాత్రమే అని ఆయన నేడు ఇలా ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్ గా,జిల్లా అధ్యక్షుడిగా ఉండటానికి కారణం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్న విషయాన్ని గుర్తుంచుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి మైనార్టీ చైర్మన్ మమ్మద్ ఖాన్, బూర్గంపాహడ్ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు తేజావత్ హరీష్, కాటమ్ వెంకట్ రామ్ రెడ్డి, ఉండేటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీని గట్టెక్కించిన ఘనత కెసిఆర్‌దే

**నిజామాబాద్ :** తెలంగాణ ఆర్టీసి రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయడంపై టిఎస్ ఆర్టీసి చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌ది ఎంతో గొప్ప మనస్సని, ఎప్పట్నుంచి బాధల్లో, కష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగులకు ఆయన గొప్ప వరం అందించారని పొగడ్తల వర్షం కురిపించారు. రాష్ట్రవ్యాప్తంగా 43వేల మంది కుటుంబాల్లో ఆయన వెలుగులు నింపారని, మేమంతా ఎప్పటికీ ఆయన చేసిన మేలును మరిచిపోమన్నఆర్టీసి చైర్మెన్ బాజిరెడ్డి ఉద్యోగుల పక్షాన కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఇన్నాళ్ల ఉద్యోగుల కష్టాలన్నీ ఒకేసారి పోగొట్టారని తెలిపారు. గత కొంతకాలంగా ఆర్టీసీ కార్మికులు ఎంతో మనోవేదనకు గురవుతున్నారన్నారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినా సొంత రాష్ట్రంలో సముచిత స్థానం దక్కలేదని అన్నారు. ఏపీలో ఉద్యోగులు ఎంతో సంతోషం గా ఉన్నారనే భావన వారిలో ఉండేదని గుర్తు చేశారు. ఇవాళ కేసీఆర్ ముందు రెండు డిమాండ్లను తాను పెట్టానని, ఒకటి.. వెయ్యి కోట్ల నిధి గ్యారెంటీని కల్పిస్తే పీఎఫ్ చెల్లించి వారికి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మంచిగా దక్కేలా చూడాలని రెండు పీఆర్‌సీ చెల్లించాలని కోరామన్నారు. కానీ ఇవన్నీ తలకిందులు చేస్తూ కేసీఆర్ ఏకంగా కార్పొరేషన్‌ను ప్రభుత్వంలో విలీనం చేయడంతో అందరి కోరిక నెరవేరిందని అన్నారు. ఇది ఎంతో పెద్ద మనస్సుతో ఆర్టీసీ ఉద్యోగులకు కేసీఆర్ ఇచ్చిన వరమని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఓ వైపు కార్పొరేషన్లను అమ్ముకుంటూ ఉద్యోగులను నడిబజార్‌లో పడేస్తుంటే.. కేసీఆర్ మాత్రం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారనడానికి చెప్పడానికి నిదర్శనమే తాజాగా విలీనం నిర్ణయం అన్నారు. ఆర్టీసి కార్మికులను ప్రభుత్వంలో చేర్చుకోవడం చిన్న విషయం కాదని, ఈ నిర్ణయం దేశానికే ఆదర్శమన్నారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్, తాను ఆర్టీసీని లాభాల బాట పట్టించేందుకు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని గుర్తు చేశారు. ఈ క్రమంలో ఉద్యోగులకు కొంత మేలు చేయగలిగామన్నారు. కానీ లాభాల బాట పట్టించలేకపోయామని, కొంత నష్టాన్ని నివారించగలిగామని, ఇప్పుడు కేసీఆర్ నిర్ణయంతో ఇక ఉద్యోగుల కష్టాలకు శాశ్వత పరిష్కారం దొరికిందని అన్నారు. ఈ నిర్ణయాన్ని యావత్ రాష్ట్ర, దేశ ప్రజలు కూడా హర్షిస్తున్నారని అన్నారు. ఏపీ ప్రభుత్వం అక్కడ తీసుకున్న నిర్ణయాల్లో ఎలాంటి లోటుపాట్లు ఉన్నాయో కమిటీ ద్వారా అధ్యయనం చేసి అంతకన్నా మెరుగైన లబ్ది చేకూరేలా ఇక్కడ నిర్ణయాలు అమలు చేస్తామన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఈ బిల్లు పాస్ చేసి ఉద్యోగుల చిరకాల వాంఛ నెరవేర్చుతామని, వారి ఉద్యమ స్ఫూర్తికి కానుకగా దీన్ని అందిస్తామని చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థని ప్రభుత్వంలో విలీనం చేయాలని రాష్ట్ర కేబినేట్ నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని ఆర్టీసి ఎండీ సజ్జనార్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. సంస్థలోని దాదాపు 43 వేల మంది సిబ్బంది



శ్రమకు దక్కిన గౌరవం ఇదని, ఎన్నో ఏళ్లుగా నిబద్ధతతో పనిచేస్తోన్న సిబ్బంది శ్రమను గుర్తించి.. వారిని ప్రభుత్వంలో విలీనం చేయాలని నిర్ణయం తీసుకున్నరాష్ట్ర ప్రభుత్వానికి టీఎస్ఆర్టీసీ కుటుంబం తరపున కృతజ్ఞతలు తెలిపారు.సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ నిర్ణయంతో సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి, ప్రజా రవాణా వ్యవస్థను తెలంగాణలో మరింతగా ప్రజలకు చేరువ చేస్తారని ఆశిస్తూనంటూ ట్విట్ చేసారు సజ్జనార్.

## బిల్లులు తిప్పి పంపడం నా ఉద్దేశం కాదు

తెలంగాణలో ఎవరికీ వ్యతిరేకం కాదని, అసలు బిల్లులను తిరస్కరించి, వెనక్కి పంపాలన్న ఉద్దేశం తనకు లేదన్నారు గవర్నర్. కావాలనే కొందరు తనమీద ఎందుకు విషం చిమ్ముతున్నారో అర్థం కావడం లేదని తమిళిసై అన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను, బాధలను చూసి చలించిపోయానని చెప్పారు. అతి త్వరలోనే వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తానని గవర్నర్ తెలిపారు. ఇప్పటికీ ప్రజలు పడుతున్న బాధలు తన కళ్ల ముందు కదలాడుతున్నాయని ఆమె వివరించారు. వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు ప్రభుత్వం మరింత రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నీట మునిగిన ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు.
రాష్ట్రంలో వరద ప్రభావంతో జరిగిన నష్టంపై ప్రభుత్వం నుంచి రిపోర్ట్ అడిగానని, అది రాగానే కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తానని తమిళిసై స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. వర్షాలపై కొన్ని పార్టీలు మెమోరాండం ఇచ్చాయని.. ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆదేశించారు. దీంతో పాటు బిల్లులు ఎందుకు తిరస్కరించానో కారణాలు చెప్పానని గవర్నర్ తమిళిసై తెలిపారు.మరోవైపు వరద బాధిత ప్రాంతాల్లో పునరావస చర్యలపై వేగంగా జరగట్లేదని కాంగ్రెస్ నాయకులు గవర్నర్‌కి ఫిర్యాదు చేశారు. రాజ్భవన్లో సీఎల్పీ అధ్యక్షుడు భట్టి విక్రమార్క నేతృత్వంలోని కాంగ్రెస్ నేతలు గవర్నర్తో సమావేశమయ్యారు.ప్రభుత్వంతో మాట్లాడి, సహాయక చర్యలు వేగవంతం చేయాలని వారు గవర్నర్‌ని కోరారు. గతంలో గవర్నర్ పలుమార్లు సామాన్య ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు పర్యటనలు చేపట్టారు.

## ప్రాజెక్టుల ఘనత మాదే

అన్నారు. ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వాలని సంకల్పించానని ఆయన గుర్తుచేశారు. రాయలసీమ కోసం జగన్ ఏనాడైనా పనిచేశారా? అని చంద్రబాబు ప్రశ్నించారు. రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్ అన్నారు. రాయలసీమలో తాము రూ.12,400 కోట్లు ఖర్చుపెట్టామని, రాయలసీమ ద్రోహి ఖర్చుపెట్టింది రూ.2 వేల కోట్లేనన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి ప్రకటించాలని వచ్చానన్నారు. రూ.10 లక్షలకోట్లు అప్పుతెచ్చి రాయలసీమకు రూ.2 వేల కోట్లు ఖర్చు పెట్టారని చంద్రబాబు విమర్శించారు.వైసీపీని భూస్థాపితం చేస్తే తప్ప మనకు న్యాయం జరగదని చంద్రబాబు పేర్కొన్నారు. వైసీపీని భూస్థాపితం చేస్తే తప్ప మనకు న్యాయం జరగదన్నారు. తెలుగుగంగ, ముచ్చుమర్రి ప్రాజెక్టులను టీడీపీనే ప్రారంభించిందని, ఎస్ఆర్బీసీ, హంద్రీనీవా ప్రాజెక్టులను టీడీపీనే ప్రారంభించిందన్నారు. నీళ్లు లేని ప్రాజెక్టులు చేసిన ఘనత చరిత్రహీనుడు ఈ సీఎందే అన్నారు. నాలుగున్నరేళ్లలో యువతకు ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా? అని చంద్రబాబు ప్రశ్నించారు. రోడ్డుకు మట్టి వేయలేరుగానీ 3 రాజధానులు కడతారట అంటూ చంద్రబాబు ఎద్దేవా చేశారు. ఒక రాజధానిని నాశనం చేసి 3 రాజధానులంటున్నారన్నారు. మన రాజధాని ఏదంటే చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నామన్నారు. పరదాల మాటున కాదు ధైర్యం ఉంటే ప్రజల్లోకి రా జగన్ అని సూచించారు. నందికొట్కూరుకు వచ్చి తాను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ అయినా జగన్ తీసుకొచ్చారా అని చంద్రబాబు ప్రశ్నించారు. ఉన్న పరిశ్రమలు కూడా పారిపోయే పరిస్థితి తీసుకొచ్చారన్నారు.తాము రూ.1,200 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, భూమి రూ.5 లక్షలకు కొని రూ.60 లక్షలకు అమ్మడమే వీళ్ల పని అని చంద్రబాబు ఆరోపించారు. వైసీపీ పాలనలో నియోజకవర్గానికి ఒక సైకో తయారవుతున్నారని స్థానిక వైసీపీ నేత బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డిని ఉద్దేశించి ఆరోపించారు. రౌడీయిజం చేస్తే తాటతీస్తానన్నారు. వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. పనిచేయని వైసీపీ నాయకులను మురికికాల్వలో ముంచేస్తే బుద్ధి వస్తుందన్నారు. బటన్ నొక్కుతున్నా అని జగన్ పదే పదే చెబుతున్నారని, బటన్ నొక్కడం కాదు, బటన్ బుక్కుడు ఎక్కువైందన్నారు. పైన రూ.10 పంపిస్తారు కింద రూ.90 నొక్కుతున్నారన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచుకుంటూ పోతున్నారని, ఇప్పటికే 8 సార్లు పెంచారని చంద్రబాబు ఆరోపించారు. కొత్త విద్యుత్ పాలసీ తీసుకొస్తానని హామీ ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించే బాధ్యత తనదే అన్నారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తానన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, యువగళం సూపర్ హిట్ అయింది యువతలో చైతన్యం వచ్చిందన్నారు. 20 లక్షల కంటే ఎక్కువే ఉద్యోగాలు ఇస్తామన్నారు. జాబు రావాలంటే బాబు రావాల్సిందేనన్నారు. నాసిరకం మద్యం సరఫరాతో పేదల రక్తం తాగుతున్నారని వైసీపీ సర్కార్ పై విమర్శలు గుప్పించారు. పాత మద్యం విధానం తెచ్చి ధరలు తగ్గిస్తామన్నారు. నాసిరకం మద్యం నుంచి విముక్తి కలిగిస్తామన్నారు.

## ఆగస్టు 8న అవిశ్వాస తీర్మానంపై చర్చ

అయితే ఈ అవిశ్వాస తీర్మానంతో మోదీ సర్కారు కూలిపోయే పరిస్థితి లేనేలేదు. అయితే ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. అందులో మెజారిటీ ఓట్లు సాధించలేమని తెలిసినప్పటికీ ప్రతిపక్షాలు ప్రవేశపెట్టాయి. దీనికి కారణం మణిపూర్ ఘటనలపై ప్రధాని మోదీని సమాధానం చెప్పించాలని నిర్ణయించుకున్నాయి. ఎందుకంటే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే లోక్‌సభలో అధ్యక్షుడిగా ప్రధాని నరేంద్ర మోదీ దానికి సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే అవిశ్వాస తీర్మానం అస్త్రాన్ని విపక్షాలు ఉపయోగించుకున్నాయి. అయితే అధికార ఎన్డీఏ కూటమికి లోక్‌సభలో పూర్తి మెజార్టీ ఉంది. అటు విపక్షాల కూటమి ఇండియాకు కేవలం 144 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు.అయితే తాము అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ దానిపై చర్చ జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని ప్రతిపక్షాలు అధికార పక్షంపై తీవ్ర విమర్శలు గుప్పించాయి. ఈ విమర్శలపై స్పందించిన కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ప్రతిపక్షాల ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ మోదీ సర్కార్‌కు ఉందని స్పష్టం చేశారు. బిల్లులను ప్రవేశపెట్టడానికి ముందే అవిశ్వాస తీర్మానాన్ని చేపట్టాలనే నిబంధన ఏమీ లేదని 10 రోజుల్లోగా ఎప్పుడైనా చేపట్టవచ్చని పీయూష్ గోయల్ వెల్లడించారు. 3 నెలలుగా ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రెండు జాతుల మధ్య తీవ్ర హింసాత్మక సంఘటనలు జరుగుతున్నాయి. ఇటీవల పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు ముందురోజు ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి అందులో ఒక మహిళపై అత్యంత దారుణంగా గ్యాంగ్‌రేప్‌కు పాల్పడిన ఘటనకు సంబంధించి వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అయ్యాయి. ఈ ఘటనపై సుప్రీంకోర్టు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మణిపూర్ పోలీసుల నిర్లక్ష్య వైఖరిపై సీరియస్ అయ్యింది.

## ఏపీ అప్పులపై లెక్కలు చెప్పిన పురందేశ్వరి

లక్షల కోట్ల ఆదాయం ఎలా వచ్చిందనే విషయంపై వైసీపీ సర్కార్ ప్రజలకు వివరణ ఇవ్వాలని దగ్గుబాటి పురందేశ్వరి డిమాండ్ చేశారు. రాష్ట్ర అప్పుల గురించి వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణంరాజు పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ 2019 నాటికి తెదేపా రూ.2,64 లక్షల కోట్లు అప్పులు భారం రాష్ట్రంపై వేసిందని, ఈ భారం క్రమేణా పెరుగుతూ 2023 నాటికి రూ.4.41 లక్షలకు చేరిందని, నాలుగేళ్ల వైకాపా పాలనలో మరో రూ.1.77 లక్షల కోట్లు అప్పుల భారం పడిందని చెప్పారన్నారు.అయితే తాను ఇటీవల మీడియా సమావేశంలో మాట్లాడిన అంశానికి, పార్లమెంటులో సీతారామన్‌గారు ఇచ్చిన సమాధానానికి మధ్య వ్యత్యాసం ఉందని పురందేశ్వరి పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌పై రూ.10.77 లక్షల కోట్లు అప్పుల భారం ఉందని తాను చెప్పానన్నారు. ఇందులో వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లుగా చేసిన అప్పు రూ.7 లక్షల కోట్లు ఉందని అన్నట్లు తెలిపారు. నిర్మలా సీతారామన్ రిజర్వు బ్యాంకు పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణాల గురించి మాత్రమే సమాధానం చెప్పారని, అనధికారంగా చేసిన అప్పులు గురించి తాను చెప్పానన్నారు.

కార్పొరేషన్లను తాకట్టుపెట్టి రూ.98,928 కోట్లు, రాష్ట్ర ఆస్తుల తనఖా పెట్టి తీసుకున్న 98 వేల కోట్లు, సోషల్ సెక్యూరిటీ బాండ్ల ద్వారా తీసుకున్న రూ.8,900 కోట్లు, ఏపీ ఫైనాన్సియల్ సర్వీసుల ద్వారా తీసుకున్న రూ.10 వేల కోట్ల రుణం, విద్యుత్ సంస్థల బకాయిలు రూ.20, 384 కోట్లు, సివిల్ సప్లైస్ నుంచి తీసుకున్న 35 వేల కోట్లు, లిక్కర్ బాండ్ల ద్వారా తీసుకున్న 8,375 కోట్లు ఉన్నాయన్నారు.అలాగే చిన్న కాంట్రాక్టర్లకు ఉన్న రూ.71 కోట్ల బకాయిలు, ఉద్యోగులకు ఉన్న రూ.33 వేల కోట్ల బకాయిలు, వివిధ ప్రభుత్వ సంస్థల నుంచి తీసుకున్న డిపాజిట్లు 1170 కోట్లు, పబ్లిక్ ఖాతా ఫండ్‌ల నుంచి తీసుకున్న రూ.26,235 కోట్లు, గ్రామ పంచాయతీల నుంచి దారి మళ్లించిన రూ.8,868 కోట్లు, జెన్‌కో, ట్రాన్స్‌కోల నుంచి తీసుకున్న రూ.,3600 కోట్లు జీపీఎఫ్ ఫండ్ నుంచి తీసుకున్న 17 వేల కోట్లు, ఇలా అనధికారంగా తీసుకున్న రుణాలన్నీ కలిపితే మొత్తం 10.77 కోట్లు అప్పులున్నాయని చెప్పానన్నారు. ఈ ప్రకటనకు తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు. పార్లమెంటు సభ్యులు అడిగిన ప్రశ్నకు 20 నుంచి నెల వరకు సమాధానం పట్టవచ్చని, తాను రాష్ట్ర అప్పులపై శ్రీమతి నిర్మలా సీతారామన్ గారిని నాలుగు రోజుల క్రితమే కలసి వివరించానన్నారు. పార్లమెంటు సక్రమంగా జరిగి ఉంటే ఈ ప్రశ్నపై చర్చ జరిగి వాస్తవ వివరాలు బయటకు వచ్చేవని, ఎఫ్ఆర్‌బిఎం విషయంలో రాష్ట్ర ప్రభత్వం చూపిన వివరాలు వాస్తవానికి దగ్గరగా లేవని అనుమానం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం రూ.40 వేల కోట్లు మాత్రమే అప్పు తీసుకునే వెసులుబాటు రాష్ట్రానికి ఉందని చెప్పారు. ఎఫ్ఆర్‌బిఎం రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై ఆధారపడి ఉంటుందని కాని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రిజర్వుబ్యాంకును పక్క దోవ పట్టించినట్లు కనిపిస్తోందన్నారు.

## కరోనా కాదు దాని తాత వచ్చినా తెలంగాణ రెడీ

ఇప్పుడు దాన్ని 15 నిముషాలకు తీసుకొచ్చినట్టు లెక్కలు వివరిస్తోంది. ప్రారంభించిన ప్రత్యేక ఎమర్జెన్సీ 108 అంబులెన్సుల్లో ఆధునిక వసతులు కల్పించినట్టు చెబుతున్నారు. అడ్వాన్సుడ్ లైఫ్ సపోర్ట్ ఉంటుందంటున్నారు. 2014లో ఇలాంటి వి ఒక్కటి కూడా లేవని ఇప్పుడు జిల్లాకు ఒకటి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నవజాత శిశువుల కోసం ప్రత్యేకంగా 10 అంబులెన్సులు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు చెబుతోంది ప్రభుత్వం. గతంలో ఇలాంటివి ఉండేవి కావన్నారు. ఇప్పుడు జిల్లాకు ఒకటి చొప్పున ఉన్నాయన్నారు.
గర్భిణీలను ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా అంబులెన్స్‌లు తీసుకొచ్చింది ప్రభుత్వం వాటికి అమ్మఒడి 102 అని పేరు పెట్టి ప్రజలకు సేవలు అందిస్తోంది. తెలంగాణ ఏర్పడ్డప్పుడు ఇలాంటివి ఉండేవి కావని నేతలు గుర్తు చేస్తున్నారు. కెసిఆర్ కిట్‌లో భాగంగా 300 వాహనాలు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు చెబుతున్నారు. రోజుకు నాలుగు వేల మంది గర్భిణీలకు సేవలు అందిస్తున్నట్టు లెక్క చూపిస్తున్నారు. ఇప్పటి వరకు 30 లక్షల గర్భిణీ స్త్రీలకు అందించారు. ఆసుపత్రిలో చనిపోయిన వారిని ఇంటికి తీసుకెళ్లేందుకు, లేదా శ్మశానవాటికకు తీసుకెళ్లడానికి కూడా ప్రత్యేక వెహికల్స్‌ను సిద్ధం చేసింది ప్రభుత్వం. వాటికి పరమపద వాహనాలు అని పేరు పెట్టారు. తెలంగాణ ఏర్పడే నాటికి ఇవి లేవని ఇప్పుడు తీసుకొచ్చినట్టు చెబుతున్నారు. ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో 50 వాహనాలు అందుబాటులో ఉన్నాయి. ఇవి రోజుకు 35 డెత్ కేసుల్లో సేవలు అందిస్తున్నాయి. ఇప్పటివరకు 74 వేల డెత్ కేసుల్లో సేవలు అందించాయి. అందుకే వీటి సంఖ్య మరింత పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇవాళ సీఎం చేతులు మీదుగా 446 వాహనాలు అందుబాటులోకి తీసుకొచ్చింది. వాటిలో 108 (ఎమర్జెన్సీ) వాహనాలు 204, 102అమ్మఒడి వాహనాలు 228, పరమపద వాహనాలు- 34 ఉన్నాయి.
అంబులెన్స్‌ల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఎక్కడి నుంచి ఎక్కడకు వెళ్తున్నాయి. ఎలా పని చేస్తున్నాయనే విషయాలు తెలుసుకునేందుకు జిపిఎస్, ఎండిటి వ్యవస్థ మానిటర్ చేస్తోందని వివరిస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న అంబులెన్స్‌లు ప్రతి రోజు 2 వేల ఎమర్జెన్సీ కేసులకు సేవలు అందిస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటి వరకు 44 లక్షల 60 వేల మందికి సేవలు అందించారని తెలిపారు. కరోనా కాదు దాని తాత వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా తెలంగాణ వైద్యరంగం ఉందన్నారు మంత్రి హరీష్‌రావు. నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేసేలా సీఎం కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్, నాలుగు టీమ్స్, వరంగల్ హెల్త్ సిటీ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో 50 వేల పడకలు అందుబాటులోకి వచ్చాయన్నారు.

## ఇలాంటి సీఎంను నేనెప్పుడూ చూడలే

లెక్కల ప్రకారం తెలంగాణ వరదకు 40 మంది బలయ్యారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 20 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు. వరదల వల్ల రాష్ట్రంలో ఇప్పటివరకు 5 వేల కోట్ల నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. రాజకీయాల కోసం ఇతర రాష్ట్రాల్లో తిరగటం కాదని అఖిలపక్షాన్ని తీసుకుని ఢిల్లీకి వచ్చి ప్రధాని మోదీతో పాటు హోంమంత్రిని కలిసి నిధులు విడుదల చేయమని అడగాలని సీఎం కేసీఆర్‌కు రేవంత్ సూచించారు. మరోవైపు బీఆర్ఎస్ ఎంపీలు ఎందుకు పార్లమెంట్‌కు వస్తున్నారో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి రూ. 20 లక్షల పరిహారం ఇవ్వాలని పంటలు నష్టపోయిన బాధిత రైతులకు ఎకరాకు రూ. 20 వేలు ఇవ్వాలని రేవంత్ డిమాండ్ చేశారు. ఓవైపు 5 వేల కోట్ల నష్టం జరిగిందని చెప్తూనే మరోవైపు కేవలం 500 కోట్లు కేటాయించారని విమర్శించారు.వరదలతో రైతులు తీవ్రంగా నష్టపోతే ఈ సమయంలో కేసీఆర్ రాజకీయాలు చేయాల్సిన అవసరం ఉందా మానవత్వం ఉన్న ఏ నేత అయినా ఇలాంటి పనులు చేస్తారా? అంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సొమ్ముతో కేసీఆర్ మహారాష్ట్రలో రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించకుండా మహారాష్ట్రకు వెళ్లి పార్టీ ఫిరాయింపుదారులకు కండువాలు కప్పుతున్నారని మండిపడ్డారు. మరోవైపు తెలంగాణను కేంద్ర ప్రభుత్వం ఆదుకోకపోతే పార్లమెంట్‌ను స్తంభింపజేస్తామని రేవంత్ చెప్పుకొచ్చారు.

## హామీలు సరే - మరి నిధులేవి.?

కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కేబినెట్ నిర్ణయించింది. దీంతో ఆర్టీసీలో పని చేస్తున్న 43వేల 373మంది కార్మికులు ఇకపై ప్రభుత్వ ఉద్యోగులు కానున్నారు. మరోవైపు హైదరాబాద్ మెట్రో రైలును మరో 415 కిలోమీటర్లకు విస్తరించాలని కేబినెట్ తీర్మానించింది. ఇందుకోసం 60 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేసింది. కేబినెట్ నిర్ణయాలు వినడానికి చెవులకు ఇంపుగానే ఉన్నప్పటికీ చెప్పినవన్నీ జరగడానికి నిధులెక్కడి నుంచి వస్తాయన్న సందేహాలు సర్వత్రా వ్యక్త మవుతున్నాయి. ఇప్పటికే పీకల్లోతు అప్పుల్లో మునిగిన కేసీఆర్ ప్రభుత్వం తాజా నిర్ణయాలు అమలు చేయాలంటే వేల కోట్ల రూపాయలు కావాల్సిందే.రాష్ట్రంలోని సుమారు 65లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో కూడా లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని బీఆర్ఎస్ హామీ కూడా ఇచ్చింది. ఇందుకోసం 27వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా కూడా వేసి ప్రతీ బడ్జెట్ లో కేటాయింపులు ప్రకటించింది. అయితే నిధుల విడుదల జరగక పోవడంతో రుణమాఫీ ఇప్పటివరకు జరగలేదు. ఎన్నికలకు మరో మూడు నెలల సమయమే ఉండడంతో సోమవారం జరిగిన కేబినెట్ భేటీలో కీలక ప్రకటన వస్తుందని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది.మరోవైపు కేసీఆర్ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన చేతివృత్తులకు ఆదరణ, దళితబంధు, గృహలక్ష్మీ పథకాలకు సంబంధించిన కేటాయింపులపై కూడా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. వరదల కారణంగా దెబ్బతిన్న రైతులకు 500 కోట్ల రూపాయలను తక్షణ సాయంగా ప్రకటించారు. కానీ గతేడాదికి సంబంధించిన పరిహారమే చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ ఇవ్వలేదన్న విమర్శలున్నాయి. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలివ్వడం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి కత్తిమీద సాముగా మారిందన్న ఆరోపణలున్నాయి. ప్రతీ నెల పదో తేదీ దాటితే తప్ప జీతాలివ్వలేని పరిస్థితి నెలకొందని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ క్యాబినెట్ నిర్ణయాలు కేవలం ఎన్నికల కోసమే ఇచ్చారు తప్ప తీర్చడానికి కాదని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు.

## కళ్ల కలక విషయంలో ఆందోళన అవసరం లేదు

శాఖ పూర్తి అప్రమత్తతో ఉందన్నారు. పలు జిల్లాల్లో కళ్ల కలక కేసులు నమోదవుతున్న నేపథ్యంలో మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని విభాగాల ఉన్నతాధికారులు, అన్ని ఆసుపత్రుల సూపరింటెండెంట్లు సహా అన్ని జిల్లాల వైద్యాధికారులతో మంత్రి హరీశ్ రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

కళ్ల కలక పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇన్‌ఫెక్షన్ వ్యాప్తి నివారణ చర్యలు, చికిత్స తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను మంత్రి హరీశ్ రావు ఆదేశించారు. ఆశా, ఏఎన్ఎంలు లక్షణాల ఆధారంగా ఇన్ఫెక్షన్ సోకిన వారిని గుర్తించి, సమీప ఆసుపత్రుల ద్వారా చికిత్స అందేలా చూడాలన్నారు. గురుకులాలు, విద్యార్థుల హాస్టళ్లలో పరిశుభ్రత గురించి అవగాహన పెంచాలన్నారు. ఇన్‌ఫెక్షన్ సోకిన వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, తరుచూ చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ఇన్‌ఫెక్షన్ సోకిన వారు వాడిన టవల్స్, బెడ్ షీట్స్, కర్చీఫ్, పిల్లో వంటివి వినియోగించకపోవడం వల్ల వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చన్నారు.చికిత్సలో వినియోగించే కంటి చుక్కలు, ఆయింట్‌మెంట్లు, అవసరమైన మందులను పీహెచ్సీ, బస్తీ దవాఖాన, పల్లె దవాఖానాల స్థాయి నుంచి అన్నిఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని, లక్షణాలు ఉన్న వారు ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని సూచించారు. మరింత ఎక్కువ మందికి వైద్య సేవలు అందించేలా సరోజని దేవి కంటి ఆసుపత్రి ఓపీ వేళలు పెంచాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను మంత్రి ఆదేశించారు.వర్షాకాలం ఇన్ఫెక్షన్లు సోకే అవకాశం ఉంటుంది కాబట్టి, ఆసుపత్రుల్లో పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత సూపరింటెండ్లదేనని మంత్రి హరీశ్ రావు తెలిపారు. ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ మెకానిజం తప్పకుండా పాటించాలన్నారు. ఆసుపత్రుల వారిగా ఏర్పాటు చేసుకున్న ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీ ప్రతి సోమవారం సమావేశమై, చర్చించుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ నిబంధనలు పాటించేలా జిల్లా వైద్యాధికారులు చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు కొనసాగించాలన్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన ఎయిర్ ఫిల్టర్లు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు.మహిళ సమగ్ర ఆరోగ్యం కోసం మంగళవారం నాడు నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ క్లినిక్స్ పనితీరును డీఎంహెచ్వో, ప్రోగ్రాం ఆఫీసర్లు మానిటరింగ్ చేయాలని హరీశ్ రావు తెలిపారు. ఆరోగ్య మహిళ క్లినిక్స్ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి, మహిళలకు అవగాహన కల్పించి, వైద్య సేవలు పొందేలా చూడాలన్నారు.

## అన్నాభావు సాఠేకు భారతరత్న ఇవ్వాలి

రూపాయల అభివృద్ధి పనులకు కూడా సీఎం జగన్ భూమి పూజ చేశారు. కైలాసపురంలో ఏర్పాటు చేయబోతున్న ఇనార్బిట్ మాల్‌ను కె. రహేజా గ్రూపు అభివృద్ధి చేయనుంది. 2026 నాటికి ఈ మాల్‌ను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. ఈ మాల్ కోసం పోర్టుకు చెందిన భూమిని 30 ఏళ్ల పాటు లీజుకు తీసుకున్నారు. అదే కంపెనీ హిందూపురంలో కూడా ఎలక్ట్రానిక్, టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేయబోతుందని సీఎం జగన్ తెలిపారు.
విశాఖ పర్యటన సందర్భంగా మొత్తం రూ.864.88 కోట్ల విలువైన ప్రాజెక్టులకు సీఎం జగన్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.135.88 కోట్లతో జీవీఎంసీ చేపడుతున్న ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఆంధ్ర విశ్వ కళాపరిషత్‌లో పలు నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టులను సీఎం జగన్ ప్రారంభించారు. ఏయూ క్యాంపస్‌లో సుమారు రూ.21 కోట్లతో స్టార్టప్ టెక్నాలజీ ఇంక్యుబేషన్ హబ్ (ఏ హబ్)ను అభివృద్ధి చేశారు. 2025 నాటికి 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో దేశంలోనే అతిపెద్ద ఇన్నొవేషన్ హబ్‌గా దీన్ని తీర్చిదిద్దనున్నారు. విభిన్న రంగాలకు చెందిన ఇంక్యుబేషన్ సెంటర్‌తోపాటు ఎనెక్స్ సెంటర్స్, ప్రోటోటైపింగ్/మేకర్స్ ల్యాబ్, స్టూడెంట్ ఐడియేషన్ సెంటర్లను అభివృద్ధి చేయనున్నారు. రూ.44 కోట్లతో ఫార్మా కంపెనీల కోసం 55,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నెలకొల్పిన ఫార్మా ఇంక్యుబేషన్, బయోలాజికల్ మానిటరింగ్ హబ్‌ను సీఎం ప్రారంభించారు. డిజిటల్ క్లాసులు, డిజిటల్ పరీక్షల కోసం రూ.35 కోట్లతో అల్గోరిథమ్ పేరుతో ఏయూ డిజిటల్ జోన్ అండ్ స్మార్ట్ క్లాస్ రూమ్స్ కాంప్లెక్స్‌ను నూతనంగా నిర్మించారు. అంతర్జాతీయ అనలిటిక్స్‌లో మాస్టర్ ప్రోగ్రాములు నిర్వహించేలా ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ సెంటర్‌ను రూ.18 కోట్లతో 25,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. మెరైన్ ఫార్మింగ్, ప్రాసెసింగ్ ప్యాకేజింగ్‌లో నైపుణ్య శిక్షణ కోసం అవంతి ఫుడ్స్‌తో కలిపి రూ.11 కోట్లతో ఏయూ అవంతి ఆక్వా కల్చర్ స్కిల్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ హబ్‌ను నెలకొల్పారు. వీటిని ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించి విద్యార్థులతో మాట్లాడారు. నూతన భవనాల ద్వారా 2025 నాటికి ఆంధ్రా యూనివర్సిటీ దేశంలో విభిన్న రంగాలకు అతిపెద్ద ఇంక్యుబేటర్ హబ్‌గా తయారు అవుతుందని అంచనా వేస్తున్నారు. కనీసం 350కుపైగా స్టార్టప్స్‌తోపాటు 150కు పైగా పేటెంట్లు, ట్రేడ్ మార్క్‌ను నమోదు చేస్తుందని అంచనా. ఈ హబ్స్ ద్వారా కనీసం 2,000 మందికి ప్రత్యక్షంగా, 5,000 మందికి పరోక్షంగా ఉపాధి లభించడమే కాకుండా ఎగుమతులు దిగుమతుల ద్వారా ఆర్థిక వ్యవస్థకు రూ.480 కోట్ల వరకు సమకూరనుంది.
**అన్నాభావు సాఠేకు భారతరత్న ఇవ్వాలి** అనంతరం కేసీఆర్ ప్రసంగించారు. మహారాష్ట్ర గడ్డకు నా ప్రణామం. అణగారిన వర్గాల కోసం అన్నాభావు గొంతెత్తారు. సమస్యలను చూసి అన్నాభావ్ ఎప్పుడూ వెనక్కి తగ్గలేదు. వంచిత, పీడిత ప్రజల తరఫున అన్నాభావ్ నిలిచారని కేసీఆర్ అన్నారు.'అన్నాభావు సాఠే గొప్పదనాన్ని రష్యా దేశం గుర్తించింది. కానీ మన దేశం గుర్తించలేకపోయింది. సాఠేను మన దేశం పట్టించుకోలేదు. రష్యా ప్రభుత్వం అన్నాభావ్‌ను అక్కడికి పిలిపించి సత్కరించింది. అన్నాభావ్ సాఠేను లోక్‌షాహెర్ బిరుదుతో సత్కరించారు. రష్యాలోని గ్రంథాలయాల్లో అన్నాభావ్ విగ్రహాలను ప్రతిష్ఠించారు. రష్యా కమ్యూనిస్ట్ నేత మ్యాక్సిమ్ గోర్కి నవల 'మా' ప్రపంచ ప్రసిద్ధి చెందింది. 'మా' అనే నవల వివిధ భాషల్లో అనువాదం జరిగి ప్రతి దేశంలో అందుబాటులో ఉంది. రష్యా ప్రభుత్వం అన్నాభావ్‌ను భారత మ్యాక్సిమ్ గోర్కి అని ప్రశంసించింది అని కేసీఆర్ వివరించారు. అయితే, అన్నాభావ్ రచనలు మరాఠీలో మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు సీఎం కేసీఆర్. అన్నాభావు సాఠే రచనల పట్ల ఇప్పటికైనా మహారాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. ఆయన రచనలను ఇతర భాషల్లోకి అనువదించాలి. అన్నాభావ్ రచనలు ఏ ఒక్క వర్గానికి పరిమితం కాదు సార్వజనీనం. అన్నాభావ్ రచనలతో ప్రపంచానికి విజ్ఞానం లభిస్తుంది. మాతంగ్ సామాజిక వర్గానికి మహారాష్ట్ర రాజకీయాల్లో సముచిత స్థానం దక్కలేదు. మాతంగ్ సామాజిక వర్గానికి బీఆర్ఎస్ తరఫున సముచిత స్థానం కల్పిస్తామని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

## పవన్ కళ్యాణ్‌పై సినిమా తీస్తా

- బ్రో సినిమాలో నన్ను అపహాస్యం చేసేలా పాత్ర
- పెళ్లిళ్లు-పెటాకులు.నిత్యపెళ్లికొడుకు లాంటి టైటిళ్లు
- పవన్ తీరుపై మండిపడ్డ మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ:** జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై బయోపిక్ తీస్తానని మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ అందరు భార్యల పిల్లలతో పాటు మహిళా లోకం అతడికి గుణపాఠం చెబుతారని.. సినిమా వర్క్ మొదలైందన్నారు. కొందరు నటీనటులను సంప్రదించామన్న ఆయన.. నిత్యపెళ్లి కొడుకు, పెళ్లిళ్లు పెటాకులు, తాళి- ఎగతాళి, మూడు ముళ్లు- ఆరు పెళ్లిళ్లు, బహుభార్యా ప్రావీణ్యుడు, మ్యారేజెస్ రిలేషన్స్ అఫెండర్, 'అయిన పెళ్లిళ్లెన్నో పోయిన చెప్పులు ఎన్నో' అనే టైటిల్స్ పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు తమకు మంచి టైటిల్ సూచించినా పరిశీలిస్తామని, ప్రజాదరణ తమకు ముఖ్యమన్నారు. అసలే ఎన్నికలు వస్తున్నాయి, సాధ్యమైనంత త్వరగా పవన్ పై సినిమాను పూర్తి చేస్తామని చెప్పారు. తనను కించపరచాలని బ్రో సినిమాలో ఉద్దేశపూర్వకంగా శ్యాంబాబు పాత్ర క్రియేట్ చేశారని మరోసారి ఆరోపించారు. ఇలాంటి సినిమాలు చూస్తే జనాలు ఆదరించరని, ఇకనుంచి పవన్ సినిమాలు సక్సెస్ అయ్యే ఛాన్స్ లేదని వ్యాఖ్యానించారు. అయితే ఎవర్ని పడితే వార్ని కెలికితే గుణపాఠం తప్పదు అంటూ సినిమా రంగాన్ని అంబటి హెచ్చరించారు.

బ్రో సినిమాలో శ్యాంబాబు అనే పాత్రను పవన్ కళ్యాణ్ దూషించి, కించపరిచేలా క్యారెక్టర్ ను క్రియేట్ చేశారని మంత్రి అంబటి అన్నారు. సినిమా కలెక్షన్లు తగ్గుతున్నాయి కనుక సినిమాపై కాంట్రవర్సీ చేయడంపై మూవీ యూనిట్ ఫోకస్ చేసిందని ఎద్దేవా చేశారు. భారీ బడ్జెట్ తో తెరకెక్కించిన బ్రో సినిమా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. సినిమాకు 65 నుంచి 70 కోట్లు వరకు మాత్రమే వచ్చే అవకాశం ఉందన్నారు. సినిమాపై ఫోకస్ చేయకుండా, కొందరు వ్యక్తులను టార్గెట్ చేసి సినిమా తీస్తే ఫోకస్ పోయి కమర్షియల్ హిట్ అవ్వదన్నారు. త్రివిక్రమ్, పవన్ కళ్యాణ్ కూర్చుని ఓ సీన్ క్రియేట్ చేసి ఆనందాన్ని పొందుతున్నారని ఆరోపించారు. వారాహి అమ్మవారిని తన కాలు కింద ఉండేలా వాహనాన్ని తీసుకొచ్చిన రోజే పవన్ కళ్యాణ్ పతనం మొదలవుతుందని గతంలోనే చెప్పానన్నారు. పవన్ రాజకీయంగా సినిమాలు చేస్తే ఓకే, కానీ ఎంటర్ టైన్మెంట్ పేరుతో సినిమాలు తీస్తూ వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని క్యారెక్టర్స్ తీసుకురావడం మంచిది కాదని అంబటి సూచించారు. నీతి, నిజాయితీపరుడు పవన్ బ్రో సినిమాకు తీసుకున్న రెమ్యూనరేషన్ ఎంత తీసుకున్నారో చెప్పాలన్నారు.

దీనిపై ఎంత పన్ను చెల్లించారో చెప్పాలని పవన్ ను డిమాండ్ చేశారు. ఒక్క రోజు రూ.2 కోట్ల పారితోషికం తీసుకునే వ్యక్తి అయితే పవన్ దాదాపు 40 రోజులు షూటింగ్ లో పాల్గొన్నట్లయితే రూ.80 కోట్లు ఆయన తీసుకుని ఉండొచ్చు.. అయితే సూపర్ హిట్ అని చెప్పుకుంటున్న బ్రో సినిమాకు కనీసం పవన్ రెమ్యూనరేషన్ కూడా కలెక్షన్లు రాలేదు అన్నారు. గతంలో చిరంజీవి సైతం కొన్నేళ్లు సినిమాకు దూరంగా ఉన్నారని గుర్తుచేశారు. ఓ సినిమా తీసేటప్పుడు అది పొలిటికల్ మూవీనా, లేక కేవలం వినోదాత్మక సినిమానా చెప్పి అలాగే తెరకెక్కించడం మంచిదన్నారు. తమిళంలో ఓటీటీలో సక్సెస్ అయిన సినిమాను తెలుగులో బ్రో పేరుతో భారీ బడ్జెట్ తో తెరకెక్కించారని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పవన్ కళ్యాణ్ ఆయన మేనల్లుడు సాయిధరమ్ తేజ్ ప్రధాన పాత్రలు పోషించగా, సముద్రఖని ప్రత్యేకశ్రద్ధ దర్శకత్వం వహించగా త్రివిక్రమ్ శ్రీనివాస్ మాటలు రాయగా.. విశ్వప్రసాద్ టీజీ సినిమాను నిర్మించారని చెప్పారు. టీడీపీ, జనసేనకు విశ్వప్రసాద్ ఫండ్స్ ఇస్తున్నారని సైతం రాంబాబు ఆరోపించారు.

## బాల్‌పురస్కారాలకు దరఖాస్తులు

**- ప్రకటన విడుదల చేసిన కలెక్టర్**

విజయవాడ,ఆగస్ట్1(ఆర్ఎన్ఎ):రాష్ట్రీయా బాల్ పురస్కార్ అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు.2023 సంవత్సరానికి గాను ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ అవార్డులను ప్రధానం చేసేందుకు 18 సంవత్సరాల లోపు బాల బాలికల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా కీడలు, సామాజిక సేవా రంగం నూతన ఆవిష్కరణలు పర్యావరణ పరిరక్షణ సాంస్కతిక సాంప్రదాయాలు తదితర రంగాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన బాల బాలికలు అవార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.
అర్హత గల బాల బాలికలు తమ దరఖాస్తులను ఆగస్టు 31వ తేది లోపు వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అవార్డుల ప్రధానం కొరకు నియమించబడిన జాతీయ ఎంపిక కమిటీ దరఖాస్తులను పరిశీలించి సర్చ్ కమ్ స్క్రీనింగ్ సిఫార్సుల ఆధారంగా అవార్డు గ్రహీతలను కమిటీ నిర్ణయించి తుది ప్రకటన చేయడం జరుగుతుందన్నారు. ఎంపిక కాబడిన అవార్డు గ్రహీతలకు డిసెంబర్ 26న వీర్‌బల్ దివాస్ రోజు అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. బాల్ పురస్కార్ కింద పతకం సర్టిఫికేట్ లక్ష రూపాయల నగదు అవార్డును ప్రముఖులచే వ్యక్తిగతంగా అందజేయబడుతుందన్నారు. ఇతర వివరాలకు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయం నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# మంత్రుల మెడపై అనర్హత కత్తి

## తప్పుడు అఫిడవిట్ల తో పదవులా.?

## వీళ్లను రాజకీయాల నుండి బహిష్కరించండి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో గత ఎన్నికల సందర్భంగా దాఖలు చేసిన అఫిడవిట్లు, కౌంటింగ్, అఫిడవిట్ల మార్పు తదితర అంశాలపై ఎమ్మెల్యేలు, మంత్రులపై ప్రత్యర్థులు దాఖలు చేసిన పిటిషన్ల విచారణ ఊపందుకుంది. ఎన్నికలకు మరో ఐదు నెలలు మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో న్యాయస్థానాలు అనర్హత పిటిషన్ల విచారణ వేగవంతం చేశాయి. ఇప్పటికే కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్‌రావు ఎన్నికల చెల్లదని కోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో విచారణ ఎదుర్కొంటున్న మంత్రులు, ఎమ్మెల్యేల్లో టెన్షన్ మొదలైంది. తమ ఎన్నికను కూడా కోర్టు రద్దు చేస్తే అనర్హత వేటు పడుతుందని, వచ్చే ఎన్నికల్లో పోటీకి అర్హత కోల్పోతామని ఆందోళన చెందుతున్నారు.

### 30 మందిపై పిటిషన్లు..

తెలంగాణలో 2018 ఎన్నికల అనంతరం 30 మంది ఎమ్మెల్యేలపై కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. అఫిడవిట్లలో తప్పుల ఆధారంగానే ప్రత్యర్థులు పిటిషన్లు దాఖాలు చేశారు. 30 మందిలో 90 శాతం మంది అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందనవారే. ఇందులో ఇటీవలే వనమా వెంకటేశ్వర్‌రావు పిటిషన్‌పై విచారణ పూర్తికావడంతో కోర్టు తీర్పు ఇచ్చింది. తాజాగా ముగ్గురు మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్, కొలప్పుల ఈశ్వర్‌పై దాఖలైన పిటిషన్లపై విచారణ వేగంగా జరుగుతోంది.

### విచారణ ఆపాలని పిటిషన్లు..

ఇదిలా ఉంటే తమ ఎన్నికను కోర్టు ఎక్కడ చెల్లదని ప్రకటిస్తుందో అని ఆందోళన చెందుతున్న ఎమ్మెల్యేలు, మంత్రులు విచారణ ఆపాలని పిటిషన్లు వేస్తున్నారు. వారం క్రితం శ్రీనివాస్‌గౌడ్ పిటిషన్ వేయగా, కోర్టు దానిని కొట్టేసింది. విచారణ తుది దశలో ఉన్నప్పుడు కొట్టివేయడం కుదరదని స్పష్టం చేసింది. మరోవైపు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు, ఎన్నికల అధికారులపైనా కేసు నమోదు చేయాలని మూడు రోజుల క్రితం పోలీసులను ఆదేశించింది. మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల అఫిడవిట్‌లో శ్రీనివాస్‌గౌడ్ తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించారని, శ్రీనివాసగౌడ్ ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదంటూ మహబూబ్‌నగర్‌కు చెందిన రాఘవేంద్రరాజు అనే వ్యక్తి పిటిషన్ వేశాడు. ఈ క్రమంలో అఫిడవిట్, ఆధారాలను కోర్టుకు సమర్పించాలని పిటిషనర్‌ను ధర్మాసనం ఆదేశించింది. కోర్టు విచారణ పై మీడియాకు ఎలాంటి సమాచారం షేర్ చేసుకోవద్దు వాది, ప్రతివాది ఇద్దరిని ఆదేశిస్తూ తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

### మంత్రి గంగులపై..

ఇదిలా ఉండగా, మరో మంత్రి గంగుల కమలాకర్‌పై దాఖలు చేసిన పిటిషన్‌పై కూడా విచారణ ఊపందుకుంది. ఎన్నికల అఫిడవిట్ లో గంగుల కమలాకర్ తప్పుడు వివరాలు ఇచ్చారంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. 2018 ఎన్నికల సమయంలో బండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గంగుల చేతిలో ఓడిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆయన కరీంనగర్ ఎంపీ స్థానం నుంచి పోటీ చేసి గెలిచారు. పిటిషనర్‌ను క్రాస్ ఎగ్జామ్ చేసేందుకు అనుమతి ఇచ్చింది హైకోర్టు. రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి శైలజతో కమిషన్ ఏర్పాటు చేసిన హైకోర్టు ఆగస్టు 12 నుంచి 17 వరకు క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ అగస్ట్ 21కి వాయిదా వేసింది.

### తాజాగా కొప్పుల కూడా..

ఇక ధర్మపురి ఎమ్మెల్యే కొప్పులు ఎన్నికపై కూడా కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణకుమార్ కోర్టుకెక్కారు. ఈ పిటిషన్‌పై ఇటీవల స్రాంగ్‌రూం తెరిచి ఈవీఎంలు పరిశీలించాలని కోర్టు ఆదేశించింది. అయితే స్ట్రాంగ్ రూం కీస్ దొరకలేదని అధికారులు కోర్టుకు నివేదించారు. తాజాగా తనపై దాఖలైన పిటిషన్ కొట్టేయాలని కొప్పుల కోర్టును ఆశ్రయించారు. దీనిపై మంగళవారం విచారణ జరిపిన కోర్టు దానిని కొట్టేసింది. పిటిషన్ విచారణార్హం కాదని తేల్చి చెప్పింది.

### ఎన్నిక రద్దయితే..

ముగ్గురు మంత్రులతోపాటు మరో 26 మంది ఎమ్మెల్యేలు కూడా విచారణ ఎదుర్కొంటున్నారు. విచారణ వేగవంతం కావడంతో అందరిలో ఆందోళన నెలకొంది. కోర్టు ఎన్నిక రద్దు చేస్తే గడిచిన ఐదేళ్ల వేతనం చెల్లించడంతోపాటు, వచ్చే ఐదేళ్లు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కోల్పోతారు. అనర్హత వేటు పడుతుంది. ఇప్పటికే 30 మందికి టికెట్లు ఇవ్వొద్దని కేసీఆర్ భావిస్తున్నారు. మరో 26 మందిపై కేసులు విచారణలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో గులాబీ బాస్ కూడా టెన్షన్ పడుతున్నట్లు తెలుస్తోంది.

### వీళ్లను రాజకీయ బహిష్కరణ చేయండి..

ఎన్నికలలో పోటీ చేసే ముందు తమ వివరాలు నీతి నిజాయితీ బద్దంగా సమర్పించలేని ప్రజాప్రతినిధులను వెంటనే అనర్హులుగా ప్రకటించి భవిష్యత్తులో వీళ్ళు పోటీ చేయకుండా తీర్పు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

తమ వివరాలే నీతి నిజాయితీగా ఇవ్వలేని వీళ్లు ఇక ప్రజలకు ఎలా నీతి నిజాయితీగా సేవ చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిజమే కదా ఇలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండి ప్రజాప్రతినిధులు అయితే ప్రజలకు నష్టమేసుమీ.

# పాదయాత్రతో ప్రజల మనస్సు గెలుచుకున్న మాధవరం

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఈశాన్య రాష్ట్రాల్లో పాదయాత్ర చేసిన నాయకులు ఎమ్మెల్యే , నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్న సంఘట నలు కోకొల్లలు.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ని భూస్థాపితం చేసిన తెలుగు దేశం పార్టీ.నాలుగు పర్యాయాలు గెలిచిన టిడిపి పార్టీ.వైఎస్ రాకతో కుడితిలో పడ్డ ఎలుకలా తెలుగు దేశం పార్టీ నేతల పరిస్థితి.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రంలో చేవెళ్ల నుంచి పాదయాత్ర మొదలు పెట్టిన విషయం అందరికి తెలిసిందే. ఆ పాదయాత్ర తో వైఎస్ రాజశేఖరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కి పూర్వవైభవం సంతరించుకుం
ది.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రజలకు సేవలు అందించారు. దాని తర్వాత 2018 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ఆర్ సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర మొదలు పెట్టి, సార్వత్రిక ఎన్నికల్లో అత్యధికంగా మెజారిటీ 151 సీట్లు గెలిచిన పార్టీ గా చరిత్ర సృష్టించింది.అందుకే నిత్యం ప్రజల మధ్య లో ఉన్న మరేదోతెలియని అనుభూతి కలుగుతుంది,అదే పాదయాత్ర కు ఉన్న క్రేజీ.ఇక అసలు విషయానికి వస్తే కూకుట్పల్లి నియోజకవర్గంలో రెండు సార్లు గెలిచిన మాధవరం కృష్ణారావు,ఈ తన గెలుపుని ఛాలెంజ్ గా తీసుకుని "ప్రజల మధ్యలో నేను" అంటూపాదయాత్రకు శ్రీకారం చుట్టారుకూకట్పల్లి నియోజకవర్గం బోయిన్ పల్లి డివిజన్ లో నిన్నమంగళవారం (అన్నింటికీ శుభ సూచకం మంగళం) పదమూడు కాలనీలు, బస్తీలు తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకుంటున్నారు ఎంకేఆర్.ఉదయం 7:30కు బోయిన్పల్లి డివిజన్ లో ఉన్నస్వర్ణధామ నగర్ లో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలోస్వామి వారిని దర్శించుకునిఆపై పాదయాత్ర ప్రారంభించారు.మొదటగా శ్రీ సాయి ఎంక్లేవ్,బడి గూడ,మదర్సా , ముస్లిం బస్తీ, యాదవ్ బస్తీ, కుమ్మరి బస్తీ,యాది రెడ్డి కాలనీ, శాంతినికేతన్ కాలనీ, బృందావన్ కాలనీ, సిండికేట్ బ్యాంక్ కాలనీసాయి కృష్ణ కాలనీ, విఠల్ ఎంక్లేవ్,శివ ఎంక్లేవ్, సాయంత్రం4:30 నుంచి 7:30 వరకు తొమ్మిది కాలనీలు, రెండు బస్తీల్లో పాదయాత్ర చేసిన బిఆరెఎస్ సినియర్ నాయకులు డివిజన్ కార్యకర్తలు , స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్, ఎమ్మెల్యే తో సహా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.మధ్యహనం మల్లారెడ్డిఫంక్షన్ లో సమావేశం ఏర్పాటు చేసి నాలుగు డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ ప్రజలు సమావేశానికి హాజరైనారు.మాధవరపాదయాత్రతో ప్రజల మనస్సుగెలుచుకున్న మాధవరం.కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఈశాన్య రాష్ట్రాల్లో పాదయాత్ర చేసిన నాయకులు ఎమ్మెల్యే





,నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్న సంఘటనలు కోకొల్లలు.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకాంగ్రెస్ ని భూస్థాపితం చేసినతెలుగు దేశం పార్టీ.నాలుగు పర్యాయాలు గెలిచిన టిడిపిపార్టీ.వైఎస్ రాకతో కుడితిలో పడ్డ ఎలుకలా తెలుగు దేశం పార్టీ నేతల పరిస్థితి.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేవెళ్ల నుంచి పాదయాత్ర మొదలు పెట్టిన విషయం అందరికి తెలిసిందే.ఆ పాదయాత్ర తో వైఎస్ రాజశేఖరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిపూర్వవైభవం సంతరించుకుంది.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పర్యాయలు వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రజలకు సేవలు అందించారు.దాని తర్వాత 2017 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ఆర్ సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర మొదలు పెట్టి,2019 సార్వత్రిక ఎన్నికల్లో అత్యధికంగా మెజారిటీ 151 సీట్లు గెలిచిన పార్టీ గా చరిత్ర సృష్టించింది.అందుకే నిత్యం ప్రజల మధ్య లో ఉన్న మరేదోతెలియని అనుభూతి కలుగుతుందని, పాదయాత్ర కు ఉన్న క్రేజీని తెలుసుకుని షెడ్యూల్ రెడీ చేసుకున్నారు.ఇక అసలు విషయానికి వస్తే కూకట్పల్లి నియోజకవర్గంలో రెండు సార్లు గెలిచిన మాధవరం కృష్ణారావు, ఈసారి తన గెలుపుని ఛాలెంజ్ గా తీసుకుని "ప్రజల మధ్యలో నేను" అంటూ పాదయాత్రకు శ్రీకారం చుట్టారు .కూకట్పల్లి నియోజకవర్గం బోయిన్ పల్లి డివిజన్లో నిన్నమంగళవారం (అన్నింటికీ శుభ సూచకం మంగళం) పదమూడు కాలనీలు, బస్తీలు తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకుంటున్నారు ఎంకేఆర్.ఉదయం 7:30కు బోయిన్పల్లి డివిజన్ లో ఉన్నస్వర్ణధామ నగర్ లో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలోస్వామి వారిని దర్శించుకునిఆపై పాదయాత్ర ప్రారంభించారు.మొదటగా శ్రీ సాయి ఎంక్లేవ్,బడి గూడ,మదర్సా , ముస్లిం బస్తీ, యాదవ్ బస్తీ, కుమ్మరి బస్తీ,యాది రెడ్డి కాలనీ, శాంతినికేతన్ కాలనీ, బృందావన్ కాలనీ, సిండికేట్ బ్యాంక్ కాలనీ సాయి కృష్ణ కాలనీ, విఠల్ ఎంక్లేవ్,శివ ఎంక్లేవ్, సాయంత్రం4:30 నుంచి 7:30 వరకు తొమ్మిది కాలనీలు, రెండు బస్తీల్లో పాదయాత్ర చేసిన బిఆరెఎస్ సినియర్ నాయకులు డివిజన్ కార్యకర్తలు , స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్, ఎమ్మెల్యే తో సహా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.మధ్యహనం మల్లారెడ్డి ఫంక్షన్ లో సమావేశం ఏర్పాటు చేసి నాలుగు డివిజన్ కార్పొరే టర్లు, డివిజన్ ప్రజలు సమావే శానికి హాజరయ్యారు.మాధవ రం కృష్ణారావు మాట్లాడుతూ "దళిత బంధువు" లబ్ధిదారు లకు ఎమ్మెల్యే కొన్ని సూచనలు సలహాలు తెలియజేశారు.ప్రతి ఒక్క లబ్ధిదారుడికి "దళిత బంధువు"వల్ల ప్రభుత్వం నుంచి పది లక్షలు ఆర్థిక సహాయం అందుతుంది, అదే నాలుగు డివిజన్ (బేగంపేట,ఫత్తెనగర్, బాలానగర్,బోయిన్పల్లి) లబ్ధిదారులు కలిసి నలభై లక్షలతో ఓ యూనిట్ఏర్పాటు చేస్తే తక్కువ సమయంలో ఎక్కువ లాభాలుసొంతం చేసుకోవడం సులువుఅన్నారు మాధవరం కృష్ణారావు.కలిసి వ్యాపారం చేస్తే కష్టాలు దరి చేరవు.అలాగే తక్కువరోజుల్లోనే కల నెరవేరుతుంది.
ఇది నా వ్యక్తిగత ఆలోచన నచ్చితే అమలు చేయండి, ఫలితాలు అద్భుతంగా ఉంటాయి.ఇలా బోయిన్పల్లి డివిజన్ లో అరవై కాలనీలు , ఉదయం, సాయంత్రం ఆరు రోజుల పాటు పాదయాత్ర కొనసాగుతుంది అని కూకట్పల్లి నియోజకవర్గంఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు.అలాగే తాను చేసే నియోజకవర్గం అభివృద్ధిలో ఏమైనా సమస్యలు,ఇబ్బందులు మిగిలి పోయి ఉంటే ఈ పాదయాత్ర ద్వారాతెలుసుకొని వీలైతే అక్కడిక్కడేపరిష్కారం, లేకపోతే అధికారులకు తెలియజేసి యుద్ధప్రాతిపదికన చర్యలుతీసుకోవాలని ఎంకేఆర్ వెల్లడించారు.ఈపాదయాత్ర ద్వారా మూడో సారి గెలుపు అత్యధిక మెజారిటీతో గెలుపొందుతాననిఎమ్మెల్యే మరోసారి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, బిఆరెఎస్ సినియర్ నాయకులు కర్రీ జంగయ్య, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి డివిజన్ జనరల్ సెక్రటరీ హరి నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# శంకరమ్మ టికెట్ తన్నుకుపోయిన శ్రవణ్

## - అమరుడి తల్లికి మళ్లీ మొండిచెయ్యే

## - అమరుల కుటుంబాలకు దక్కని ప్రాధాన్యత

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయి నెలలు గడుస్తోంది. వాటి భర్తీపై రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తూ వచ్చింది. గవర్నర్‌తో ఉన్న విభేదాలు, గతంలో పాడి కౌషిక్‌రెడ్డి విషయంలో గవర్నర్ తిరస్కరించడం వంటి పరిణామాలతో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ విషయంలో కేసీఆర్ సర్కార్ ఆచితూచి వ్యవహరిస్తూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరిని ఎంపిక చేసింది. ఈమేరకు క్యాబినెట్ సమావేశంలో ఆమోదం కూడా తెలిపింది. ఇందులో ఒకరు బీసీ సామాజికవర్గానికి చెందిన దాసోజు శ్రవణ్, మరొకరు ఎరుకల సామాజికవర్గానికి చెందిన కుర్ర సత్యానారయణను ఎంపిక చేశారు.

### ఆచితూచి ఎంపిక..

ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సీఎం కేసీఆర్ ఆచితూచి వ్యవహరించినట్లు తెలుస్తోంది. మరో నాలుగు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వెనుకబడిన కులాల ఓట్లు కొల్లగొట్టేందుకు బీసీ, ఎస్టీ సామాజికవర్గాలకు టికెట్లు ఖరారు చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు మొదటి నుంచి మొండిచేయి చూపుతూ తెలంగాణ వ్యతిరేకులను అందలం ఎక్కించిన కేసీఆర్ గవర్నర్ కోటా ఎమ్మెల్సీ విషయంలో మాత్రం ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇచ్చారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ ఎవంట ఉండి తర్వాత ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడంతో పార్టీని వీడిన దాసోజు శ్రవణ్ కాంగ్రెస్, బీజేపీలో చేరి మునుగోడు ఎన్నికల సమయంలో తిరిగి గులాబీ గూటికి చేరాడు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న శ్రవణ్, ప్రస్తుత ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు ఎసరు పెట్టే ప్రయత్నాలు చేశాడు. దీంతో కేసీఆర్ పోటీ లేకుండా చేసేందుకు శ్రవణ్‌ను గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఇక 1999 నుంచి 2004 వరకు సంగారెడ్డి ఎమ్మెల్యేగా పనిచేసిన కుర్ర సత్యానారాయణ ఇటీవలే బీఆర్ఎస్‌లో చేరారు. తర్వాత బీజేపీలో చేరారు. 2017లో బీఆర్ఎస్ గూటికి వచ్చారు. కార్మిక సంఘం నాయకుడిగా పటాన్‌చెరువు ప్రాంతంలో మంచి గుర్తింపు ఉంది.

### శంకరమ్మకు మరో'సారీ నిరాశే

ఇక తెలంగాణ మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్రం కోసం ఆత్మాహుతి చేసుకున్న తొలి అమరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు మాత్రం కేసీఆర్ మొదటి నుంచి మొండిచేయి చూపుతున్నారు. ఉద్యమ సమయంలో శంకరమ్మ తల్లిని ఆదరించిన కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఆమెను పట్టించుకోవడం పూర్తిగా మానేశారు. ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని డిమాండ్ వచ్చినా అసలు పట్టించుకోలేదు. తాజాగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆమెను హైదరాబాద్‌కు పిలిపించుకుని సత్కరించారు. దీంతో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ



టికెట్ ఖాయమని ప్రచారం జరిగింది. కానీ యథావిధిగా ఊరించి ఉసూరుమనిపించారు గులాబీ బాస్. ఇటీవలే బీఆర్ఎస్‌లో చేరిన శ్రవణ్ కూడా శంకరమ్మ సామాజికవర్గానికి చెందనవారే. ఈ నేపథ్యంలో శంకరమ్మ టికెట్‌ను శ్రవణ్ తన్నుకుపోయారు. అమరుడి తల్లికి మళ్లీ నిరాశే మిగిలింది.

# నిస్తేజంలో టీడీపీ నేతలు

**పల్నాడు** టీడీపీ నాయకులు ఫ్రస్టేషన్‌లో, నిరాశ నిస్పృహల్లో నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు తెలిపారు. పల్నాడు రేపల్లెలో ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం యాత్రలో బీసీ సదస్సు నిర్వహించారని అక్కడికి పెయిడ్ ఆర్టిస్టులను తీసుకొచ్చారని ఎంపీ స్పష్టం చేశారు. వాస్తవాలను మాట్లాడుతుంటే టీడీపీ నాయకులు కొందరు ఉలిక్కి పడుతున్నారని, ఫ్రస్టేషన్‌కు గురై ఏవేవో చేస్తున్నారని మండిపడ్డారు.

# కాశీ విశ్వనాధ ఆలయంలో విశేషం

## – కళ్లు తెరిచిన విగ్రహం – పోటెత్తిన భక్తులు

**శ్రీకాళహస్తి** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి దక్షిణ కాశీగా పేరు ఉంది. శ్రీకాళహస్తి పట్టణంలో ఎన్నెన్నో పురాతన ఆలయాలు ఉన్నాయి. అందులో ఈ టి సి కేంద్రంలోని అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వనాథ ఆలయానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఇక్కడ శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలోనే పూజాధి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.అయితే ఇక్కడ పూజలు నిర్వహిస్తుండగా?స్వామి వారు కళ్ళు తెరవడం పూజారి కంట పడింది. ఈ విషయం దావనంలా వ్యాపించింది. భక్తులు తండోప తండాలుగా తరలివచ్చారు.స్వామివారిని దర్శించుకున్నారు.ఉదయం పూజారి గంగయ్య స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. పూజలకు ఉపక్రమిస్తుండగా.. శివలింగం నుంచి స్వామి వారు కళ్ళు తెరిచినట్లుగా కనిపించారు. వెంటనే స్థానికులు వచ్చి పరిశీలించగా అదే మాదిరిగా కనిపించింది. ఈ విషయం పట్టణంలో ఆ నోటా ఈ నోటా విస్తరించడంతో భక్తులు అధిక సంఖ్యలోఆలయానికి చేరుకున్నారు. కనులారా స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

# టీటీడీ ఎక్స్ అఫిషియో సభ్యునిగాకరికాలవలవన్ ప్రమాణస్వీకారం



**తిరుమల** రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్ సోమవారం తిరుమల శ్రీవారి ఆలయంలో టీటీడీ బోర్డు ఎక్స్-అఫిషియో సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వేదపండితులు తీర్థ ప్రసాదాలు అందించి ,వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల కరికాలవలవన్ మీడియాతో మాట్లాడారు. తనకు ఈ అవకాశం కల్పించిన వేంకటేశ్వర స్వామి వారికి , ముఖ్యమంత్రి శ్రీవైఎస్.జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుమలలో భక్తులకు ఇప్పటికే మెరుగైన వసతులు ఉన్నాయని చెప్పారు . స్వామివారి ఆశీస్సులు, బోర్డు, అధికారుల సహకారంతో భక్తులకు మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.

# విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవర్చుకోవాలి

## - ప్రతి విద్యార్థి ఒక్కో మొక్కను నాటాలి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల** విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని అలవర్చుకుంటూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి విద్యార్థి హరితహారం కార్యక్రమంలో ఒక్కో మొక్కను నాటాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో రోటరీ క్లబ్, ఆపి, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్, రాధిక దంపతులు,రోటరీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మంచాల కృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ సిరిసిల్ల శ్రీనివాస్, అధ్యక్ష కార్యదర్శులు ఏవి ఎల్ ఎన్ చారి, ఎన్.రాజుహజరై దివ్యంగులకు వీల్ చైర్ లను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతులమీదుగా అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ రోటరీ క్లబ్, ఆపి, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను అవగాహన చేసుకుంటూ పర్యావరణ పరిరక్షణలో విద్యార్థినీ విద్యార్థులు తమ భాగస్వామ్యాన్ని విస్మరించకుండా సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు.అలాగేముఖ్యమంత్రి కెసిఆర్ విద్యారంగం అభివృద్ధి కోసం చేస్తున్న కృషి గొప్పదన్నారు.ఆనంతరం కళాశాల ఆవరణలలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలోజిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ మున్సిపల్ కమిషనర్ జి అనిల్ కుమార్, డిఈ రాజేశ్వర్, మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ వై. సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ పడాల తిరుపతి, వార్డు కౌన్సిలర్ చుక్క నవీన్,ఇతర వార్డు కౌన్సిలర్ మల్లికార్జున్, మంచాల జయ, వసంత , విఎల్ ఎన్ చారి, కరీంనగర్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు పట్నం వేణుగోపాల్, సామాజిక కార్యకర్త ఉత్తూరి గంగాధర్ ,కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్మిషన్లలో లేట్ ఫీజు మినహాయింపు

**హైదరాబాద్ :** ప్రభుత్వ కాలేజీల్లో ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు లేట్ ఫీజు రద్దు చేశారు. ఈ మేరకు సోమవారం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం గడువు ముగిసిన తర్వాత అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసే విద్యార్థుల నుంచి రూ.500 లేట్ ఫీజు వసూలు చేయాలని నిర్ణయించారు. ఈ నిర్ణయంపై విమర్శలు రావడంతో ఉపసంహరించుకున్నారు. ప్రైవేట్ కాలేజీల్లో మాత్రం లేట్ ఫీజు నిర్ణయాన్ని అమలు చేయనున్నారు. కాగా, అడ్మిషన్ల గడువును ఆగస్టు 5 వరకు పొడిగించారు. 6 నుంచి 16వ తేదీ వరకు రూ.500 లేట్ ఫీజుతో అనుమతించనున్నారు.

# మొత్తం 25మంది ఎమ్మెల్యేలపై కేసులు వనమా కేసు తీర్పుతో మళ్లీ అలజడి

హైదరాబాద్ : తెలంగాణ హైకోర్టులో మొత్తం 25మంది వరకు ఎమ్మెల్యేల ఎన్నిక చెల్లదంటూ పిటిషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. మొత్తం 25 మంది ఎమ్మెల్యేల ఎన్నిక చెల్లదంటూ దాఖలైన పిటిషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. 2018 లో ఎన్నికల సందర్భంగా ఈ పిటిషన్‌లన్నీ దాఖలయ్యాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎలక్షన్ పిటిషన్‌ల తీర్పుపై నేతల్లో అలజడి నెలకొంది. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు తీర్పు నేపథ్యంలో ఎలక్షన్ పిటిషన్‌లకు ప్రాధాన్యత చోటు చేసుకుంది.ప్రస్తుతం హై కోర్టులో 30 కు పైగా పెండింగ్ పిటిషన్‌లు ఉన్నాయి. అందులో 25 కు పైగా పిటిషన్‌లు అధికార పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేల పైనే కావడం గమనార్హం. శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, చెన్నమనేని రమేష్, మర్రి జనార్ధన్, ముత్తిరెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డితో పాటు మరికొందరిపై ఎలక్షన్ పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఇప్పటికే వనమా ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు ఇప్పటికే తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వనమాపై జలగం వెంకట్రావు పిటిషన్ వేశారు.

# ఫ్లెక్సీలు వెయ్యకుంటే వీళ్ళు నాయకులు కాదా.?

- జవహర్ నగర్ కమిషనర్ కు ఫ్లెక్సీలు కనపడటం లేదా.?
- మంత్రి మల్లారెడ్డి ఫోటో ఉంటే ఫ్లెక్సీలు తీయరా.?
- సామాన్యుడికి ఒక న్యాయం ప్రజాప్రతిని ఒక న్యాయమా.?
- డిప్యూటీ మేయర్ కు ప్రభుత్వ నిబంధనలు తెలియవా.?
- కేటీఆర్ మాటలకు విలువ ఇవ్వని అధికార పార్టీ నేతలు





**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా కార్యకర్తతో జరుపుకున్నారు. వర్షాలు పడి ప్రజలందరూ నానా ఇబ్బందుల్లో ఉంటే అధికార పార్టీ డిప్యూటీ మేయర్ అయి ఉండి విచ్చలవిడిగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ఘనంగా జన్మదినం జరుపుకోవడం చూస్తుంటే ప్రజలు కష్టాల్లో ఉన్నారన్న బాధ కూడా డిప్యూటీ మేయర్ కు లేదా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ స్వయంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే జరిమానాలు వేయండి అని వారిపై కేసులు నమోదు చేయండి అని స్వయానా మున్సిపల్ శాఖ మంత్రి చెప్పినా అధికార పార్టీ నాయకులకు పుట్టినరోజులు అయినా, మంత్రి రా కైనా, శంకుస్థాపనైన, ఫ్లెక్సీలు లేనిదే వీళ్ళు కార్యక్రమాలు నిర్వహించడం లేదని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ డిప్యూటీ మేయర్ పై చర్యలు తీసుకోరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఫ్లెక్సీ ల వల్ల వాతావరణం కాలుష్యం అవుతుందని ఫ్లెక్సీలను ఏర్పాటు చేయద్దని మంత్రి కేటీఆర్ చెప్పిన వారి మాటలకు అధికార పార్టీ నాయకులు విలువ ఇవ్వడం లేదంటే ఫ్లెక్సీలు లేనిదే అధికార పార్టీ నాయకులకు కార్యక్రమాలు నిర్వహించుకోవడం లేదు. జవహర్ నగర్ కార్యాలయం ముందు ఫ్లెక్సీలు ఉన్న కమిషనర్ వాటిని చూస్తూ కూడా తొలగించకుండా మౌనంగా ఉన్నారు అంటే అసలు కమిషనర్ డ్యూటీ చేస్తున్నారా నిద్రపోతున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల సమస్యలపై చిత్తశుద్ధిలేని ప్రజా ప్రతినిధులు అధికారులు జవహర్ నగర్ మున్సిపాలిటీలో ఉన్నారని అందుకే అభివృద్ధికి నోచుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా డిప్యూటీ మేయర్ తన బాధ్యతను తెలుసుకొని వ్యవహరిస్తే బాగుంటుందని ప్రజాప్రతినిధిగా ప్రభుత్వ వ్యతిరేక పనులు చేయడం మానుకుంటే మంచిదని ప్రజలు సూచిస్తున్నారు.

## యాంటి నార్కోటిక్ బ్యూరో ఏసిపిగా సుబ్బిరాంరెడ్డి

- బాధ్యతలు స్వీకరించిన పోలీస్ అధికారి
- డ్రగ్స్ సరఫరా ముఠాపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం
- మర్యాదపూర్వకంగా భేటీ అయిన ఎడిటర్ వెంపటి విజయ్ కుమార్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మహానగరంలో యాంటి నార్కోటిక్ బ్యూరో సహాయ పోలీస్ కమీషనర్ గా సుబ్బిరాంరెడ్డి నియామకమయ్యారు. ఈ మేరకు ఏసిపిగా పదోన్నతి పొందారు. గతంలో సైదాబాద్ పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌజ్ ఆఫీసర్ గా పని చేశారు. ప్రస్తుతం పోలీస్ కమాండ్ కంట్రోల్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రశ్న ఎడిటర్ వెంపటి విజయ్ కుమార్ ఏసిపిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎవరైనా , ఎక్కడైనా డ్రగ్స్ సప్లై చేస్తే వారి పై ఉక్కు పాదం మోపుతామని, తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఏక్ మినార్‌ను తలపిస్తున్న అక్రమ నిర్మాణం

## సీతాఫలమండి కార్పొరేటర్ కను సైగల్లోనేనా.?

- సీతాఫలమండి డివిజన్ లో అక్రమ నిర్మాణాలకు అంతు లేదా.?
- ఈ అక్రమ నిర్మాణా ప్రారంభోత్సవానికి మున్సిపల్ మంత్రిని ఆహ్వానించండి: ఎం ఆర్
- అధికారులకు చేయి తడిపితే అక్రమ నిర్మాణాలు కనపడవా.?
- సికింద్రాబాద్ సర్కిల్ లో టౌన్ ప్లానింగ్ అధికారులదే రాజ్యమా.?
- సీతాఫలమండి డివిజన్ లో అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా.? సెటిల్మెంట్ లేనా.?



**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో వింత వింత అక్రమ నిర్మాణాలు జరుగుతుంటాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏకమై ఇక్కడ అక్రమ నిర్మాణాల దందా చేస్తున్నారని ప్రజల ఆరోపణలు.

సీతాఫలమండి రహదారిపై ఏక్ మినార్ స్టైల్లో ఓ అక్రమ నిర్మాణం జరుగుతుంటే నిత్యం అక్కడి నుండి వెళ్లే స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కు కనిపించకపోవడం చాలా పెద్ద ఆశ్చర్యం. ఇక్కడ రహదారి విస్తరణ ఉన్న ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేస్తారు ఎందుకంటే స్థానిక కార్పొరేటర్ సహకారం పూర్తిగా ఉంటదని ప్రతిపక్ష నాయకుల ఆరోపణ. నిత్యం స్థానిక ఎమ్మెల్యే వెళ్లే రహదారిలో ఈ అక్రమ నిర్మాణం జరుగుతుంటే ఒక్కరోజైనా ఎమ్మెల్యే దృష్టిలో పడలేదా.? రోడ్డు విస్తరణ ఉండంగా సెట్ బ్యాక్ లు చేయకుండా ఎలా నిర్మాణాలు చేస్తున్నారని అధికారులను ఎమ్మెల్యే ఎందుకు ప్రశ్నించలేదు.? అది ఆయన బాధ్యత కాదా.? అయిన అనుమతి లేకుండా సీతాఫలమండి రహదారిపై పక్కింటి నెంబర్ 11-2-18/8 దాదాపు వంద గజాల స్థలంలో నాలగుంతస్తులు ఎలా నిర్మిస్తున్నారని ప్రశ్నించకపోవడం విడ్డూరమే కదా.? అని టీపీసీసీ సెక్రెటరీ ఎం ఆర్ శ్రీనివాస్ ఆరోపించారు. అయిన సికింద్రాబాద్ నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాలు అందరికీ తెలిసి జరుగుతుంటే ఎందుకు ప్రశ్నిస్తారని ఎం ఆర్ మండిపడ్డారు.సికింద్రాబాద్ సర్కిల్ సీతాఫలమండి డివిజన్ రహదారిపై అక్రమ నిర్మాణం చేపడుతున్న అధికారులకు కనపడలేదా.? న్యాక్ ఇంజనీర్లు అసలు నోటీసులు జారీ చేశారా.? అధికారులు అడ్డుకున్న ఏ ధైర్యంతో అక్రమ నిర్మాణదారులు రోడ్డు విస్తరణ ఉండగా నిర్మాణాలు ఎలా చేస్తున్నారు అంటే టౌన్ ప్లానింగ్ అధికారులకు ముందుగానే మామూళ్లు అందాయా.? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు, న్యాక్ ఇంజనీర్లకు, చైన్ మాన్ల కు చేయి తడిపితే అక్రమ నిర్మాణాలు కనబడవా.? సికింద్రాబాద్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని దినపత్రికలో కథనాలు ప్రచురించిన అధికారులు వాటిపై చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజాప్రతినిధుల పేరు చెప్పడం ఇక్కడ అధికారులకు సర్వసాధారణంగా మారింది. స్థానిక కార్పొరేటర్లు కూడా అక్రమ నిర్మాణాల వద్ద సెటిల్మెంట్లు చేసుకుని ముందుగాల టౌన్ ప్లానింగ్ అధికారులకు కావలసింది సమర్పించుకుంటున్నారు. దానితో ఎన్ని ఫిర్యాదులు చేసినా ఎన్ని పత్రికలలో కథనాలు వచ్చిన, చివరికి జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు తీసుకునే పరిస్థితి లేకుండా పోయింది అంటే జిహెచ్ఎంసి విభాగం ఎంత అవినీతి అక్రమాలలో కూరుకు పోయిందో అర్థం చేసుకోవచ్చని ప్రతిపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీతాఫలమండి డివిజన్ లో అక్రమ నిర్మాణాలపై అధికారులు అసలు స్పందించడం లేదని ఎందుకంటే ముందుగానే లంచాలకు అమ్ముడు పోతున్నారు కాబట్టి. మొత్తం మీద అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ ఏసిపి కిందిస్థాయి సిబ్బంది వారికి తోచిన విధంగా అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారని ఫిర్యాదుదారుల మాటలు కూడా లెక్కచేయకుండా అక్రమ నిర్మాణదారులకే వత్తాసు వ లు కు తు న్నా ర ని రోడ్డుపై ఇంత పెద్ద నిర్మాణం జరుగుతున్న ఉన్నత అధికారులకు కనపడలేద్ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ నిబంధనలను ఎక్కడ కూడా అమలు చేయకుండా వారికి తోచిన విధంగా అక్రమ నిర్మాణదారులకు సూచనలు సలహాలు కూడా వాళ్లే ఇస్తున్నారా.? అక్రమ నిర్మాణాలకు అంతేలేకుండా పోయిందని సికింద్రాబాద్ జోనల్ లో ఎన్నో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అనుమతులు ఒక లెక్క నిర్మాణాలు ఒక లెక్క చేపడుతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని కాసులు కనబడితే అక్రమ నిర్మాణాలు కంటికి కనపడవు అన్నట్లుగా మారింది సి కి ం ద్రా బా ద్ సర్కిల్ అధికారుల పరిస్థితి.

మరి ఎక్కడా లేని విడ్డూరంగా ఇక్కడ రహదారిపై ఏక్ మినార్ ని మైమరపించే విధంగా నిర్మిస్తున్న ఈ అక్రమ నిర్మాణ ప్రారంభో త్సవానికి స్థానిక కార్పొరేటర్ ప్రత్యేక చొరవ తీసుకొని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ను పిలిస్తే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు.



# పైన పటారం లోన లొటారం

- హెూటల్లపై ఫుడ్ ఇన్స్పెక్టర్లు తనిఖీలు చేపట్టాలి
- ఫుడ్ ఇన్స్పెక్టర్ నెంబర్లు గోడలపై ఏర్పాటు చేయాలి
- అపరిశుభ్రంగా ఉన్న హెూటల్ పై చర్యలు తీసుకోవాలి





**నాచారం(ప్రశ్న న్యూస్)** హబ్సిగూడ సుప్రభాత్ హెూటల్ అశుభ్రానికి నిలయంగా మారింది. హెూటల్ వెలుపాల నిర్వహిస్తున్న టీ పాయింట్ చూస్తే వామిథింగ్ రాకమానదు. ఈగలతో నిండిపోయి దుర్వాసన జలుతున్న ఈ ఫోటో చూస్తే పరిస్థితి మీకే అర్థమవుతుంది. ఇంత అశుభ్రమైన స్థలంలో టీ కాఫీ తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు సుప్రభాత్ హెూటల్ నిర్వాహకులు. ఫుడ్ ఇన్స్పెక్టర్ హెూటళ్లను తనిఖీ చేయరా, ఇలా నిర్వహిస్తున్న టీ షాపులు, హెూటల్ పై అధికారులు తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. హెూటలలో కిచెన్ రూమ్ శుభ్రంగా లేకపోయినా పట్టించుకోవడంలేదని హెూటల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ నెంబర్లు కూడా ఎక్కడ కనిపియ్యవని ఏదైనా తిను పదార్థంలో ఏమైనా వచ్చినా ఎవరికి తెలపాలో కూడా తెలియని పరిస్థితిలో ఏమి చేయాలో తెలియక అక్కడి నుంచి వెళ్లిపోవడం జరుగుతుందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అశు భ్రమైన ఆహార పదార్థాలు వచ్చిన ఏమీ చేయలేకపోతున్నామని ప్రతి హెూటలలో తప్పనిసరిగా ఆ ప్రాంత ఫుడ్ ఇన్స్పెక్టర్ నెంబర్, పోలీస్ స్టేషన్ నెంబర్లు గోడలపై ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. అపరిశుభ్రానికి, నాణ్యత లేని ఆహార పదార్థాలు సరఫరాకు కేరాఫ్ అడ్రస్ గా మారిన సుప్రభాత్ హెూటల్ పై ఉప్పల్ సర్కిల్ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## పాస్ ఉంటేనే ర్యాంప్ నుంచి మాడ వీధిలోకి

### యాదగిరిగుట్టలో అమల్లోకి కొత్త నిబంధన



యాదగిరిగుట్ట( ప్రశ్న న్యూస్) యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసిం హస్వామి ఆలయాధికారులు కొత్త నిబం ధన అమల్లోకి తీసుకురావడంతో స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు గతంలో మాదిరిగా ఎలాపడితే అలా దర్శనానికి వెళ్లడం ఇకనుంచి వీలు పడదు. గతంలో ప్రధానాలయంలోని తొలగించి అక్కడి నుంచి భక్తులు మాడ వీధిలోకి వెళ్లేందుకు సీసీరోడ్డుతో కూడిన ర్యాంపు వేశారు. ఈ ర్యాంప్పై నుంచే మాడవీధిలోకి భక్తులు దర్శనానికి వచ్చేవారు. ఇదేమార్గంలో కొండపైనే ఉన్న బస్టాండ్ వద్దకూ వెళ్లేవారు. ఇప్పుడు ఈ ర్యాంప్పై రూ.300 టికెట్ కొనుగోలు చేసి బ్రేక్ దర్శనాలకు వెళ్లే భక్తులు, అభిషేకంతో పాటు ప్రొటోకాల్ కార్యాలయం నుంచి అధికారి సంతకం చేసి ఉన్న పాస్ లు ఉన్న భక్తులను మాత్రమే అనుమతి స్తున్నారు. పాస్లు, టికెట్లను ఎస్పీఎఫ్ సిబ్బంది పకడ్బందీగా తనిఖీలు చేసిన తర్వాతే ర్యాంప్పైకి అనుమతిస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588

2లో